సంపుటి : 18
సంచిక : 87
Vol : 18
Issue : 87



RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, గురువారం 28 మే 2026
Karimnagar, Thursday 28 May 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED

పీపుల్స్‌డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్

Cell : 9493019044
9618509859



## ఎస్ఐఆర్‌పై 'సుప్రీం'
# కీలక తీర్పు

### ఎలక్షన్ కమిషన్‌కు ఊరట..

**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా ఇప్పుడు ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ (ఎస్ఐఆర్) చుట్టూ చర్చ జరుగుతోంది. చనిపోయిన, తరలిపోయిన ఓటర్ల పేర్లు తీయాల్సి ఉండగా, వాటికి తోడు తమ రాజకీయ ప్రత్యర్థుల ఓట్లను ఈసీ సాయంతో అధికార పార్టీలు తొలగిస్తున్నాయని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అంతటితో సరిపెట్టకుండా ఎస్ఐఆర్ లో పేరు తీసేస్తే పౌరసత్వం రద్దయినట్లేనని, సంక్షేమ పథకాలు కూడా రద్దవుతాయని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెడుతూ సుప్రీంకోర్టు ఇవాళ సంచలన తీర్పు ఇచ్చింది.

ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణలో ఓటర్ల పేర్ల తొలగింపు వల్ల పౌరసత్వం రద్దయినట్లు కాదని ఇవాళ సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్,

(మిగతా 2లో...)




## బెంగళూరులో ఎబోలా
# కలకలం?

- ఉంగాడా మహిళకు వైరస్ అనుమానిత లక్షణాలు
- ఆఫ్రికా దేశాల్లో శరవేగంగా ఎబోలా వైరస్ వ్యాప్తి
- అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీతో భారత్ అలర్ట్
- బెంగళూరులో మే 23న ఉగాండా మహిళలో గుర్తింపు

**పీపుల్స్‌డైరీ–బెంగళూరు :** ఆఫ్రికా దేశాలను వణికిస్తోన్న ఎబోలా వైరస్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు నెలకొన్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంతర్జాతీయ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో అన్ని దేశాలు అప్రమత్తమయ్యాయి. భారత్ కూడా ఎబోలా ప్రభావిత దేశాల నుంచే వచ్చే ప్రయాణికులను స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో బెంగళూరులో ఉగాండాకు చెందిన ఓ మహిళకు వైరస్ లక్షణాలు బయటపడ్డాయి. దీంతో ఆమెను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 28 ఏళ్ల మహిళ మే 23న ఉగాండా

(మిగతా 2లో...)

## మే 30న సీఎంగా డీకే
# ప్రమాణస్వీకారం?



- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం
- సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ పోటీ
- రెండున్నరేళ్ల తర్వాత చేస్తామని హామీ ఇచ్చిన అధిష్ఠానం



**పీపుల్స్‌డైరీ–బెంగళూరు :** కర్ణాటకలో నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ హైకమాండ్ చర్యలు ముమ్మరం చేసింది. ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను పదవి నుంచి తప్పుకోనుండగా.. మే 30న కొత్త సీఎం ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని కాంగ్రెస్ వర్గాల తాజా సమాచారం. ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్‌తో పాటు ముగ్గురు డిప్యూటీ సీఎంలు ఉంటారని తెలుస్తోంది. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ.. ఒక ఎస్సీ, ఒక ఓబీసీ సహా ఒక మహిళకు ఉప-ముఖ్యమంత్రులుగా అవకాశం కల్పిస్తారని సమాచారం. సిద్ధరామయ్య కుమారుడు యతీంద్రకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది.

ఢిల్లీలో కాంగ్రెస్ ముఖ్యనేతలతో మంగళవారం ఉదయం నుంచి సుదీర్ఘంగా సాగిన సమావేశంలో సీఎం పదవి నుంచి తప్పుకోడానికి సిద్ధరామయ్య అంగీకరించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

(మిగతా 2లో...)

# మార్గమధ్యలో విమానం రిటర్న్!

2లో

- శాన్‌ఫ్రాన్సిస్‌కో వెళ్తూ తిరిగి వచ్చిన విమానం
- ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక లోపం..
- 8 గంటల పాటు గాలిలోనే...
- ఊపిరిపీల్చుకున్న ప్రయాణీకులు



## అప్పుల ఊబిలో నిండు కుటుంబం బలి..

- భార్య, ఇద్దరు పిల్లలను చంపేసి రైతు ఆత్మహత్య
- ఆ జిల్లాలో తీవ్ర విషాదం నింపిన ఘటన

# గుండెలను పిండేసే విషాదం

**పీపుల్స్‌డైరీ–వనపర్తి :** వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలంలో గుండెలను పిండేసే విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారం, రుణదాతల వేధింపులు తాళలేక ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. భార్య, ఇద్దరు పిల్లల చేతులు, కాళ్లు తాళ్లతో కట్టేసి నీటి సంపులో పడేసి హతమార్చిన అనంతరం.. సదరు రైతు తాను కూడా ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం (మిగతా 2లో...)



# బండి భగీరథ్‌ను కస్టడీకి తీసుకున్న పోలీసులు

- 3 రోజుల పాటు విచారణ చేయనున్న పోలీసులు
- మరిన్ని విషయాలు రాబట్టే చాన్స్

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన బండి భగీరథ్ పోక్సో కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే ఇటీవలె బండి భగీరథ్‌ను కస్టడీలోకి తీసుకుని విచారణ జరిపేందుకు మేడ్చల్ మల్కాజిరిగి కోర్టు నుంచి అనుమతి తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా అతడిని పేట్ బషీరాబాద్ పోలీసులు.. అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వారం రోజుల పాటు బండి భగీరథ్‌ను కస్టడీకి ఇవ్వాలని కోరినప్పటికీ.. కోర్టు

(మిగతా 2లో...)

# అడవిలో అద్భుత దృశ్యం

- అరుదైన తెల్ల జింక దర్శనం
- అస్సాంలోని కజీరంగా జాతీయ పార్కులో వింత

**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** వన్యప్రాణుల స్వర్గధామంగా పిలువబడే అస్సాంలోని కాజీరంగా జాతీయ పార్కులో ఒక అద్భుతమైన దృశ్యం వెలుగుచూసింది. సాధారణంగా దట్టమైన అడవుల్లో మనకు గోధుమ లేదా ముదురు రంగుల్లో ఉండే జింకలు కనిపిస్తాయి. కానీ, కాజీరంగాలోని పచ్చని గడ్డి మైదానాల్లో పాలలాంటి తెల్లటి రంగులో మెరిసిపోతున్న ఒక అత్యంత అరుదైన అల్బినో హాగ్ డీర్ పర్యాటకులను, అటవీ అధికారులను ఆశ్చర్యపరిచింది. ఈ అరుదైన తెల్ల జింకకు

(మిగతా 2లో...)



# తెలంగాణలో తగ్గిన పాఠ్యపుస్తకాల ధరలు!

- విద్యార్థులు, తల్లిదండ్రులకు భారీ ఊరట
- ఒక్కో పుస్తకంపై 20 శాతం వరకు తగ్గేచాన్స్
- జూన్ 5వ తేదీ నుంచి మార్కెట్‌లో అందుబాటులోకి...

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** త్వరలోనే 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులకు భారీ ఊరటను ఇచ్చే వార్త వచ్చింది. విద్యార్థుల పుస్తకాల ధరలు భారీగా తగ్గడం విశేషం. ఒకటవ తరగతి నుంచి 10వ తరగతి పాఠ్య పుస్తకాల ధరలు తగ్గడంతో.. ఆర్థికంగా కాస్త రిలీఫ్ లభించింది. గరిష్ఠంగా 20 శాతం వరకు ధరలు తగ్గడంతో విద్యార్థులు ఆనందంగా ఫీల్ అవుతున్నారు. ఒకవైపు యుద్ధం కారణంగా అన్ని రకాల వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ.. పుస్తకాల ధరలు తగ్గడం గమనార్హం. అయితే ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం కొన్ని రోజుల క్రితం పుస్తకాల ప్రింటింగ్ కోసం.. టెండర్లను పిలిచింది. ఈ టెండర్లలో 3 ప్రింటింగ్ సంస్థలు గతం కంటే 20 శాతం తక్కువగా కోట్ చేయడంతో పుస్తకాల ధరలు దిగి వచ్చాయి.

గతంలో ఒక్కో పేజీ ప్రింటింగ్ ధర 54 పైసలు ఉండగా.. అది ప్రస్తుతం 44.50 పైసలకు దిగి వచ్చింది. ఉదాహరణకు 1వ తరగతిలోని 3 పుస్తకాలు కలిపి గతేడాది రూ.247లు కాగా.. ఈసారి రూ.209కి తగ్గాయి. ఇక 10వ తరగతిలోని మొత్తం 8 పుస్తకాల ధర గత విద్యా సంవత్సరంలో రూ.1,078 ఉండగా ఈసారి రూ.900కి తగ్గింది. అంటే.. ఒక్క టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఈ ఏడాది రూ.178 ఆదా అయ్యాయి. జూన్ 5వ తేదీ నుంచి కొత్త పుస్తకాలు మార్కెట్లో అందుబాటులోకి (మిగతా 2లో...)

# గుండెలను పిండేసే విషాదం

(మొదటి పేజీ తరువాయి)

దోకూరు గ్రామానికి చెందిన నర్సింహులు (40) వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడు. జీవనోపాధి కోసం ఖిల్లా ఘనపూర్ మండలం సల్కాలాపూర్ గ్రామ సమీపంలోని ఒక మామిడి తోటను ఆయన కౌలుకు తీసుకున్నాడు. ఈ క్రమంలో తన భార్య ఎల్లమ్మ (36), కూతురు సాహితి (15), కుమారుడు సాయి నిహాల్ (17)లతో కలిసి సదరు మామిడి తోటలోనే ఒక తాత్కాలిక నివాసాన్ని ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. అయితే మామిడి తోట కౌలు వ్యాపారంలో నర్సింహులుకు తీవ్ర నష్టాలు వచ్చాయి. దీనికి తోడు గతంలో తీసుకున్న హోమ్ లోన్, ఇతర అప్పులు పేరుకుపోయాయి.

తీసుకున్న అప్పులు తీర్చలేక, రుణదాతల నుంచి ఒత్తిడి ఎక్కువ కావడంతో నర్సింహులు తీవ్ర మానసిక క్షోభకు గురయ్యాడు. అప్పులు తీర్చేందుకు కొంత సమయం కావాలని కోరుతూ చట్టపరంగా లాయర్‌ను ఆశ్రయించేందుకు ప్రయత్నించగా.. ఆయన ఐపీ పెట్టడానికి వెళ్తున్నాడంటూ అప్పులిచ్చిన వారు మరింత మానసికంగా వేధించడం ప్రారంభించారు. ఇంతటితో ఆగకుండా హోమ్ లోన్ రికవరీ సిబ్బంది నర్సింహులు ఇంటి గోడలపై 'అప్పు ఉన్నాడు' అంటూ అవమానకరంగా రాయడమే కాకుండా.. ఇంటిని సీజ్ చేశారని బాధితుడు ఆవేదన చెందాడు. ఇంట్లో ఉన్న వెండి, బంగారు ఆభరణాలను సైతం తీసుకువెళ్లడంతో నర్సింహులు పూర్తిగా కుంగిపోయాడు.

ఈ క్రమంలోనే తీవ్ర నిర్ణయం తీసుకున్న నర్సింహులు.. చనిపోయే ముందు ఒక సెల్ఫీ వీడియో రికార్డ్ చేశాడు. 'హోమ్ లోన్స్ బాధ భరించలేకపోతున్నాను. నా భార్యపిల్లలను చంపి నేను చనిపోతున్నాను. ఇప్పుడు అందరి కళ్లు చల్లబడ్డాయా? నేను ఎవరినీ మోసం చేయలేదు. అప్పులు ఉన్నవాళ్లను అర్థం చేసుకోండి, మనుషులను ఇబ్బంది పెట్టకండి' అంటూ కన్నీటి పర్యంతమయ్యాడు. ఆ తర్వాత తన భార్య ఎల్లమ్మ, పిల్లలు సాహితి, సాయి నిహాల్‌ల కాళ్లు, చేతులను తాళ్లతో కట్టి తోటలోని నీటి సంపులో పడేసి చంపేశాడు.



అనంతరం తాను కూడా తోటలోనే ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో దోకూరు, సల్కాలాపూర్ గ్రామాల్లో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

# తెలంగాణలో తగ్గిన పాఠ్యపుస్తకాల ధరలు!

(మొదటి పేజీ తరువాయి)


రానున్నాయి. మరోవైపు.. పుస్తకాల ధరలు తగ్గినంత మాత్రాన.. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రింటింగ్‌లో, బైండింగ్‌లో ఎలాంటి రాజీ లేకుండా.. మెరుగైన క్వాలిటీతో లామినేటెడ్ పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయి. ఇక.. వరుసగా 4వ ఏడాది కూడా పాఠ్యపుస్తకాల ధరలు తగ్గడంతో.. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం తప్పింది. 2023-24 అకడమిక్ ఇయర్‌లో 10వ తరగతి విద్యార్థుల పుస్తకాల కోసం రూ.1,482 ఖర్చు కాగా.. 2025-26లో అది రూ.1,078కు దిగి వచ్చింది. తాజా



తగ్గింపుతో ఈ ఏడాది టెన్త్ టెక్స్ట్ బుక్స్ సెట్ ధర రూ.900కు తగ్గింది.

అదే విధంగా 9వ తరగతి పుస్తకాల సెట్ ధర రూ.927 నుంచి రూ.776కు (రూ.151) తగ్గింది. 8వ తరగతి పుస్తకాల సెట్ ధర రూ.825 నుంచి రూ.690కి (రూ.135) తగ్గాయి. ప్రైమరీ క్లాసులకు కూడా ఒక్కో సెట్‌పై రూ.35 నుంచి రూ.60 వరకు ధరలు తగ్గాయి. ఇక సబ్జెక్టుల వారీగా పుస్తకాల ధర తగ్గింపు చూస్తే.. టెన్త్ మ్యాథ్స్ టెక్స్ట్ బుక్ ధర గతంలో రూ.225 ఉండగా.. ఇప్పుడు రూ.187కు తగ్గింది. సోషల్ పుస్తకం రూ.192 నుంచి రూ.160కి తగ్గింది. 9వ తరగతి మ్యాథ్స్ బుక్ రూ.201 నుంచి రూ.167కు.. 8వ తరగతి మ్యాథ్స్ రూ.205 నుంచి రూ.171కి తగ్గింది.

అయితే గతం కంటే ఇప్పుడు.. ముడి సరుకుల ధరలు 20 శాతం పెరిగినప్పటికీ.. పబ్లిషర్లు మాత్రం గతేడాది కంటే తక్కువ ధరకే పుస్తకాలను ముద్రించేందుకు ముందుకు రావడం గమనార్హం. గతేడాది ఎల్1 గా నిలిచిన ఆర్క్‌బర్డ్ సంస్థ పేజీకి 54 పైసలు కోట్ చేయగా.. ఈ ఏడాది నవతెలంగాణ ప్రింటర్స్, డీకే పబ్లికేషన్స్, సూపర్ ప్రింటర్స్ సంస్థలు కేవలం 44.50 పైసలకే పుస్తకాలను ప్రింట్ చేస్తామని ప్రకటించి.. ఎల్-1గా నిలిచాయి.



# అడవిలో అద్భుత దృశ్యం

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ స్వయంగా ఈ అద్భుతమైన వీడియోను ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. ఇలాంటి అరుదైన దృశ్యాలు నిత్యం కనిపించవు. కాజీ రంగాలో అల్బినో హాగ్ డీర్ కనిపించడం మన వన్యప్రాణుల వైవిధ్యానికి నిదర్శనం. ఇలాంటి అరుదైన జీవులను రక్షించడానికి, అస్సాం అడవుల్లో అవి సురక్షితంగా పెరగడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని సీఎం పేర్కొన్నారు.

ఈ శ్వేత వర్ణ జింకను చూసిన చాలా మంది ఇది ఏదైనా కొత్త జాతి జింక ఏమో అని భావించారు. అయితే, అటవీ అధికారులు, వన్యప్రాణి నిపుణులు దీనిపై స్పష్టతనిచ్చారు. ఇది వేరే జాతి కాదని, సాధారణ హాగ్ డీర్ జాతికి చెందినదేనని తెలిపారు. జన్యుపరమైన లోపాలు లేదా మార్పుల కారణంగా మెలనిన్ లోపించి ఈ జింక శరీరం పూర్తిగా తెల్లగా మారుతుందని, దీనిని అల్బినిజం అంటారని నిపుణులు వివరించారు. కాజీరంగా పార్కులో దాదాపు 40,000 పైగా హాగ్ డీర్లు ఉండగా, అందులో ఒకటి లేదా రెండు మాత్రమే ఇలాంటి అరుదైన రంగుతో జన్మించే అవకాశం ఉంటుంది.

యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన కాజీరంగా నేషనల్ పార్క్ ఒంటికొమ్ము ఖడ్గమృగాలకు, పులులకు ప్రసిద్ధి చెందింది. ఇప్పుడు ఈ అరుదైన అల్బినో జింకను చూసేందుకు ప్రకృతి ప్రేమికులు, వన్యప్రాణి ఫోటోగ్రాఫర్లు ఎగబడుతున్నారు. పచ్చటి అడవిలో ఇతర గోధుమ రంగు జింకలతో కలిసి ఈ తెల్ల జింక స్వేచ్ఛగా విహరిస్తున్న దృశ్యం నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. అయితే, ఇటువంటి తెల్లటి జీవులు అడవిలో క్రూర జంతువుల కంటికి సులువుగా చిక్కుతాయని, కాబట్టి వీటి రక్షణ విషయంలో అటవీ శాఖ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొందరు వన్యప్రాణి ప్రేమికులు సూచిస్తున్నారు.

# మార్గమధ్యలో విమానం రిటర్న్!

- శాన్‌ఫ్రాన్సిస్‌కో వెళ్తూ తిరిగి వచ్చిన విమానం
- ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక లోపం..
- 8 గంటల పాటు గాలిలోనే...
- ఊపిరిపీల్చుకున్న ప్రయాణీకులు

**పీపుల్స్‌డైరీ-న్యూఢిల్లీ:** శాన్ ఫ్రాన్సిస్‌కో వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం కొంత దూరం వెళ్లి తిరిగి వచ్చేసింది. సుమారు 8 గంటల పాటు ఆ విమానంలో గాలిలో ఉంది. ఆ తర్వాత విమానం సురక్షితంగా మళ్లీ ఢిల్లీలో ల్యాండ్ అయ్యింది. సాంకేతిక లోపం తలెత్తడం వల్ల విమానం మార్గమధ్యలోనే తిరుగు ప్రయాణమైనట్లు ఎయిర్‌లైన్స్ సంస్థ తెలిపింది. ఆ విమానంలో సుమారు 230 మంది ప్రయాణికులు ఉన్నారు.

ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్‌కో వెళ్తున్న ఫ్లయిట్ ఏఐ173 విమానం.. మే 27వ తేదీన ఢిల్లీకి రిటర్న్ అయినట్లు ఎయిర్ ఇండియా సంస్థ పేర్కొన్నది. టెక్నికల్ సమస్య వల్ల ఆ విమానం వెనక్కి వచ్చినట్లు చెప్పారు. ఎయిర్ ఇండియా సేఫ్టీ ప్రమాణాల ప్రకారం ఆ విమానాన్ని చెక్ చేయనున్నట్లు సంస్థ ఓ ప్రకటనలో చెప్పింది. ఢిల్లీ నుంచి బయలుదేరి వెళ్లిన ఆ విమానం సుమారు మూడు గంటల పాటు జర్నీ చేసి చైనా వైమానిక క్షేత్రంలో ఉన్న సమయంలో అకస్మాత్తుగా వెనుతిరిగింది.

ప్రయాణకులు, సిబ్బంది క్షేమంగా ఉండాలన్న ఉద్దేశంతో .. అత్యధిక ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకుని విమానాన్ని వెనక్కి రప్పించినట్లు ఎయిర్ ఇండియా సంస్థ తెలిపింది. ఆలస్యం కలిగినందుకు ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. మే 21వ తేదీన బెంగుళూరు నుంచి ఢిల్లీ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానంలో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే.



# నకిలీ విత్తనాలను అరికట్టాలి

- రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందించాలి
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్




**జమ్మికుంట. మే 27పీపుల్స్ డైరీ :** బుధవారం రోజున జమ్మికుంట మండల కేంద్రంలో దాట్ల శ్రీనివాస్ . మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో వర్షాకాలం సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాల విక్రయాలను కట్టడి చేసి, రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఏడాది నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు కఠిన చర్యలు తీసుకొని నకిలీ విత్తనాల వ్యాపారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ స్థాయిలో తనిఖీలు నిర్వహించి, రైతులకు ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను అందించాలని కోరారు. రైతులు మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి హామీ కూలీలకు 300 సల్ల పాకెట్ల పంపిణీ

**వీణవంక మే 27( పీపుల్స్ డైరీ) :** నర్సింగాపూర్ గ్రామంలోని అతిథి బిల్డర్ కొమ్మిడి రాకేష్ రెడ్డి అనుచరుడు బోయిని విద్యా సాగర్ కూతురు ఆరాధ్య పుట్టినరోజు సందర్భంగా ఉపాధి హామీ పనులలో భాగంగా వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలకు 300 సల్ల (మజ్జిగ) ప్యాకెట్లను పంపిణీ చేశారు.





# ఎస్ఐఆర్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు..!

(మొదటి పేజీ తరువాయి)


జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం.. కీలక ఉత్తర్వులు ఇచ్చింది. ఎస్ఐఆర్ ప్రక్రియ కింద నిర్వహించే విచారణ పౌరసత్వ నిర్ధారణ కాదని, అది కేవలం ఎన్నికలలో పాల్గొనడానికి మాత్రమే పరిమితమని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియ, దొడ్డిదారిన పౌరసత్వ ధృవీకరణ చర్య అని పిటిషనర్లు, ప్రతిపక్షాలు వాదిస్తున్న నేపథ్యంలో ఈ తీర్పు కీలకంగా మారింది.

ఈసీ పౌరసత్వాన్ని నిర్ధారించగలదా అనే విస్తృత ప్రశ్నకు, సుప్రీంకోర్టు ఒక కీలకమైన షరతును స్పష్టం చేసింది. సంబంధిత వ్యక్తిని ఓటర్ల జాబితాలో చేర్చాలా లేదా తొలగించాలా అనే పరిమిత కోణంలో మాత్రమే ఈసీ దానిని పరిశీలించగలదని కోర్టు పేర్కొంది. కమిషన్ పేరును తొలగించవచ్చు, కానీ అంతమాత్రాన వారు ఇకపై భారత పౌరులు కాకుండా పోరు. పౌరసత్వ నిర్ధారణతో దీనికి ఎలాంటి సంబంధం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. 2002/2003 ఓటర్ల జాబితాలో తమ పేర్లు లేని ఓటర్లు, ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తితో తమ వంశపారంపర్య సంబంధాన్ని నిరూపించుకోవాలని కోరిన ఎస్ఐఆర్ ప్రక్రియ యొక్క చట్టబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై ఈ తీర్పు వెలువడింది.

# బెంగళూరులో 'ఎబోలా' కలకలం..?

(మొదటి పేజీ తరువాయి)

నుంచి అహ్మదాబాద్.. అటు నుంచి బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చారు.



ఎయిర్‌పోర్ట్‌లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తుండగా.. అనుమానిత లక్షణాలు గుర్తించారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఆ మహిళను వెంటనే ఆస్పత్రికి తరలించారు. ఆమెను రక్త నమూనాలను సేకరించి పుణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవీ)కి పంపినట్టు అధికారులు తెలిపారు. రిపోర్ట్ నెగెటివ్ వచ్చినట్టు తెలుస్తోంది. కాగా, ఆ మహిళ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని డాక్టర్లు తెలిపారు. కర్ణాటక వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిత్విక్ రంజన్ పాండే మాట్లాడుతూ.. ఆ మహిళ ప్రస్తుతం వైద్యాధికారుల పర్యవేక్షణలో ఉన్నారని తెలిపారు. ఆమెలో కనిపించిన లక్షణాలు ఎబోలా వైరస్‌కు సంబంధించినవేనా? కాదా? అనే విషయంపై ఇప్పుడు స్పష్టత ఇవ్వలేమని అన్నారు.

మరోవైపు, ప్రాణాంతక ఎబోలా వైరస్ వ్యాప్తిపై భయాందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో రష్యా ఊరటనిచ్చే ప్రకటన చేసింది. బుండిబుగ్యో ఎబోలాకు తాము టీకాను కనుగొన్నట్టు రష్యా ఆరోగ్య మంత్రి మురాష్కో తెలిపారు. ఈ మేరకు దక్షిణాఫ్రికాలోని రష్యా ఎంబసీ ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ పెట్టింది. కొత్త ఎబోలా స్ట్రెయిన్‌ను నిరోధించే విజయవంతమైన వ్యాక్సిన్‌ను రష్యా శాస్త్రవేత్తలు కనుగొన్నట్లు తెలిపింది. ఈ టీకా బుండిబుగ్యో స్ట్రెయిన్ నుంచి రక్షణ కల్పిస్తుందని పేర్కొంది. మరోవైపు, ఉగాండా, డీఆర్సీకే దేశాల్లో ఎబోలా కేసులు, మరణాల సంఖ్య పెరుగుతూ ఉండటం ఆందోళనకు గురిచేస్తోంది. స్క్రీనింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్‌ను ముమ్మరంగా చేపడుతున్నారు. ఇప్పటి వరకూ ఎబోలా వైరస్ వ్యాప్తి కారణంగా 100 మంది చనిపోయినట్లు ఆఫ్రికా సీడీసీ ప్రకటించింది.

# మే 30న డీకే ప్రమాణస్వీకారం?

(మొదటి పేజీ తరువాయి)

ఆయన రాజ్యసభ సీటుతో పాటు జాతీయ రాజకీయాల్లో కీలక ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం రాజ్యసభలో విపక్ష నేతగా ఉన్న మల్లికార్జున ఖర్గే పదవీకాలం వచ్చే నెలతో ముగియనుండగా.. ఆ స్థానంలో సిద్ధూను కూర్చోబెట్టనున్నట్టు సమాచారం. డీకే శివకుమార్ నేతృత్వంలోని ప్రభుత్వంలో ఆయన మద్దతుదారులకు సరైన ప్రాధాన్యత కల్పిస్తామని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనపై ఆలోచించడానికి తనకు కొంత సమయం కావాలని సిద్దరామయ్య కోరినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అయితే, డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా ఎంత త్వరగా ప్రమాణ స్వీకారం చేస్తారు అన్నదే ఇప్పుడు ప్రశ్న. సిద్ధరామయ్య గురువారం లేదా శుక్రవారమే రాజీనామా చేయడం, కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈ వారాంతంలోనే జరగడం. అలాగే, అధికార బదిలీపై అంగీకారం కుదిరినందున, సిద్ధరామయ్య త్వరలోనే రాజీనామా చేస్తారని పార్టీ భావిస్తోంది. కానీ రాజకీయాల్లో ఏదీ పూర్తయ్యే వరకు పూర్తయినట్లు కాదు.

ఒకవేళ సిద్ధరామయ్య తన రాజీనామా నిర్ణయాన్ని వాయిదా వేసుకుంటే.. రాజ్యసభ ఎన్నికల తర్వాత అంటే జూన్ 18 వరకు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వాయిదా వేసే అవకాశం ఉందని వర్గాలు చెబుతున్నాయి. కర్ణాటలో మూడు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, కాంగ్రెస్ ఒక స్థానాన్ని సిద్ధరామయ్యకు ఆఫర్ చేసింది. రెండోది సిట్టింగ్ ఎంపీగా ఉన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, మిగతాది డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేష్‌కు దక్కే అవకాశం ఉందని ఆ వర్గాలు తెలిపాయి.

# బండి భగీరథ్‌ను కస్టడీకి తీసుకున్న పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

మాత్రం 3 రోజులకే అనుమతి ఇచ్చింది. దీంతో ఈ మూడు రోజులు బండి భగీరథ్‌ను విచారణ చేసి.. ఈ కేసులో మరిన్ని విషయాలను రాబట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఇక పోక్సో కేసులో అరెస్ట్ అయిన బండి భగీరథ్‌ను కోర్టు ఆదేశాలతో చర్లపల్లి జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. మేడ్చల్ మల్కాజిరిగి కోర్టు అతడికి 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ క్రమంలోనే ఇప్పటికే బాధిత బాలిక, ఆమె తల్లి, బండి భగీరథ్ ఫ్రెండ్స్‌ను విచారణ జరిపిన పేట్ బషీరాబాద్ పోలీసులు.. కీలక సమాచారాన్ని సేకరించారు. ఈ నేపథ్యంలోనే బండి భగీరథ్‌ను కూడా వారం రోజుల పాటు తమ కస్టడీకి అప్పగించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. దానిపై మంగళవారం విచారణ జరిపిన కోర్టు.. 3 రోజులు కస్టడీకి ఇస్తున్నట్లు తెలిపింది.

ఇక పోలీసులు వేసిన కస్టడీ పిటిషన్‌ను బండి భగీరథ్ తరపు లాయర్ కరుణాసాగర్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఒకవేళ కోర్టు.. బండి భగీరథ్‌ను కస్టడీకి అనుమతిస్తే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల మధ్య మాత్రమే విచారణ జరపాలని.. కోరారు. అంతేకాకుండా విచారణకు ముందు, తర్వాత అతడికి మెడికల్ టెస్టులు నిర్వహించాలని కోరారు. విచారణ సమయంలో బండి భగీరథ్‌పైన బలవంతంగా ఎలాంటి పద్ధతులు వాడకుండా పోలీసులను ఆదేశించాలని కోర్టుకు ఆయన లాయర్ విజ్ఞప్తి చేశారు.

# రైతులు పండించిన ప్రతి గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**మండల కాంగ్రెస్ నాయకుల హామీ**



**ఏటూరు నాగారం మే 27 (పీపుల్స్ డైరీ) :** రైతులు పండించిన వరి ధాన్యన్ని ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భరోసా కల్పించారు. బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు దుష్ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న గారి ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా ధాన్యం సేకరణ కొనసాగుతోందని పేర్కొన్నారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తూకం వేసి కొనుగోలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లింపులు కూడా త్వరితగతిన జరుగుతున్నాయని వివరించారు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు రైతులను తప్పుదోవ పట్టించేలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని, అలాంటి దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ మండల నాయకులు చిటమట రఘు, ఆర్టిఏ మెంబెర్ వసంత శ్రీనివాస్, జిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్, ఆత్మ చైర్మన్ కర్ల అరుణ, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, శివాలయం చైర్మన్ మాడుగురి ప్రసాద్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, ఆత్మ డైరెక్టర్ సయ్యద్ ముస్తఫా, మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సర్వ సాయి, గోపాల్, మండల యూత్ ఉపాధ్యక్షులు జీమిడ కళ్యాణ్, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, కొండాయి రమేష్, సద్దాం, మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు గార మహేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న పిఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్



**ఏటూరునాగారం మే 27( పీపుల్స్ డైరీ) :** రైతు కష్టాల్లో ఉంటే తన హోదాను పక్కనపెట్టి సహాయం చేయడంలో ఏటూరునాగారం పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్ ఎల్లప్పుడూ ముందే ఉంటారని మరోసారి నిరూపితమైంది. మొన్నటికి మొన్న రాత్రి సమయంలో బురదలో దిగబడిన ధాన్యపు లోడ్ డీసీఎంను స్వయంగా దగ్గరుండి, జేసీబీ రప్పించి బయటకు తీయించిన అశోక్ గౌడ్, ఈరోజు రోడ్డుపై వెళ్తున్న రైతుకు ఆపన్నహస్తం అందించి తన నిరంతర సేవా నిరతిని చాటుకున్నారు.

**ఘటన వివరాల్లోకి వెళ్తే...**

బుధవారం ఒక రైతు తన ట్రాక్టర్ (ట్రాలీ) పై ధాన్యపు బస్తాల లోడుతో వెళ్తుండగా, ప్రమాదవశాత్తు ఒక బస్తా రోడ్డుపై కిందపడిపోయింది. అదే సమయంలో ఆ మార్గంలో కారులో ప్రయాణిస్తున్న చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్ ఈ విషయాన్ని గమనించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే తన వాహనాన్ని ఆపి, కారు దిగి రోడ్డుపైకి వచ్చారు. కిందపడిన బస్తాను ఎత్తడానికి శ్రమిస్తున్న వారికి తోడుగా నిలిచి, స్వయంగా తానే ఆ ధాన్యపు బస్తాను ఎత్తి, తన సొంత కారులోనే ఎక్కించుకున్నారు. అనంతరం ఆ బస్తాను సదరు రైతుకు సురక్షితంగా అందేలా చేసి పెద్ద మనసు చాటుకున్నారు. పదవులు, హోదాలు కేవలం కార్యాలయాలకే పరిమితం కాదని, ప్రజా సేవలోనే అసలైన తృప్తి ఉందని అశోక్ గౌడ్ నిరంతరం నిరూపిస్తున్నారు. అన్నదాతల కష్టాన్ని చూసి చలించి, వరుసగా ఇలా క్షేత్రస్థాయిలో స్పందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్ చొరవపై స్థానిక రైతులు, ప్రజలు అభినందనల వర్షం కురిపిస్తున్నారు. ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ" ముందుండే ఇలాంటి నాయకుడు దొరకడం గర్వకారణమని స్థానికులు కొనియాడుతున్నారు. వీరి వెంట తాటి కృష్ణ, చిట్టి మల్ల సమ్మయ్య, యలవర్తి శ్రీనివాస్, నరసింహాచారి, పాల్గొనడం జరిగింది.

# గ్రామ సాంప్రదాయాల పరిరక్షణకు సీతక్క అండ

- బొడ్రాయి ప్రతిష్టాపనకు మంత్రి సీతక్క రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేత
- భక్తి కార్యక్రమాలకు కాంగ్రెస్ నాయకుల సహకారం
- ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సీతక్క ప్రోత్సాహం
- అల్లంవారిఘనపురంలో బొడ్రాయి మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు



**ఏటూరునాగారం మే 27 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని అల్లంవారి ఘనపురం గ్రామంలో నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క రూ. 15,000 నగదు విరాళాన్ని అందజేశారు. మంత్రి సీతక్క సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విరాళాన్ని గ్రామ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గ్రామ సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల పరిరక్షణకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఐక్యంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న బొడ్రాయి మహోత్సవం విజయవ ంతం కావాలని ఆకాంక్షించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలు, భక్తి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ప్రజలతో మమేకమవుతున్న మంత్రి సీతక్క సేవలు అభినందనీయమని అన్నారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను గౌరవిస్తూ ప్రతి కార్యక్రమానికి మంత్రి సీతక్క అండగా నిలుస్తున్నారని తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టాపన వంటి పవిత్ర కార్యక్రమానికి మంత్రి సీతక్క సహాయం అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్, సర్పంచ్ పలక చిన్నన్న, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుదురుపాక శ్రీనివాస్, ఉపసర్పంచ్ అల్లంల సమ్మయ్య, పోలబోయిన గోపాల్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగొలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం

- తడిసిన ధాన్యాన్నీ కొనాల్సిందే: రఘునందన్ రావు.
- తరుగు ధాన్యం ఎవరి జేబులోకి వెళ్తోంది?: ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- వరంగల్ డిక్లరేషన్ ఏమైంది?: ఈటల రాజేందర్.
- భూపాలపల్లి లో రైతు గోస- బీజేపీ భరోసా యాత్ర



**భూపాలపల్లి మే 27 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి : ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆరోపించారు. ధాన్యం మొత్తం కొనుగోలు చేసేశామని, కొంతే మిగిలి ఉందంటూ ఇప్పటికీ అబద్ధాలు చెబుతోందని మండిపడ్డారు. తేమ ఉన్నా, తడిసినా.. ధాన్యం చివరి గింజ వరకూ కొనుగోలు చేయాల్సిందేనని, రైతులకు న్యాయం జరిగే వరకూ బీజేపీ అన్నదాతలకు అండగా ఉంటుందని, ప్రభుత్వంపై పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు బీజేపీ చేపట్టిన రైతు గోస- బీజేపీ భరోసా యాత్ర బుధవారం ఉదయం భూపాలపల్లి జిల్లా చెల్పూర్ మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బీజేపీ నేతలు.. రైతులతోనూ మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి,మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడెక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారో గుర్తించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకే ఈ యాత్ర చేపట్టామన్నారు. వికారాబాద్ జిల్లాలో తాము పర్యటించనున్నామన్న సమాచారంతో రాత్రికి రాత్రి రైతుల ధాన్యాన్ని మిల్లులకు తరలించారని తెలిపారు. రాష్ట్రంలోని చాలా కొనుగోలు కేంద్రాల్లో హమాలీలు లేరని, లారీలు అందుబాటులో లేవన్నారు. పదిహేను రోజులుగా రైతులు ధాన్యం కుప్పల వద్దే కాపలా కాస్తున్నా.. టార్పాలిన్లు, గోనె సంచులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే తక్కువకే కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. అదే సమయంలో మిల్లర్లు, వ్యాపారులకు లాభం చేకూర్చేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులకు ఇబ్బందులకు గురిచేయకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపి ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతు. రాష్ట్రంలోని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని విమర్శించారు. 90 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా, క్షేత్ర స్థాయిలో 75 శాతంపైగా ధాన్యం కల్లాల్లోనే మగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో వర్షాలు కురిస్తే తడిసిన ధాన్యాన్ని కొనే నాథుడే ఉండడని, అన్నదాతలు దళారులను ఆశ్రయించి నష్టపోవాల్సిన పరిస్థితిని ప్రభుత్వమే కల్పిస్తోందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ఒక్కో బస్తాకు ఏకంగా నాలుగు కిలోల అదనపు తరుగు తీస్తూ రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ, తరుగు పేరిట రైతుల వద్ద దోచుకుంటున్న 9లక్షల టన్నుల ధాన్యం ఎవరి జేబులోకి పోతోందని ప్రశ్నించారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల గోస ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. సీఎంకు రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకటరమణ రెడ్డి,మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని, రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం చేస్తుందన్నారు. కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మి నరసయ్య మాట్లాడుతు, ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరిట రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. సకాలంలో లారీలు పంపకుండా జాప్యం చేస్తున్నారన్నారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. రైతుల కోసం ప్రకటించిన వరంగల్ డిక్లరేషన్ ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందు పట్ల కీర్తి రెడ్డి, భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎడునుతుల నిషిదర్ రెడ్డి, కన్నం యుగంధర్, ఎరుకల గణపతి, దాసరి తిరుపతిరెడ్డి, సయ్యద్ గాలిఫ్, పెంద్యాల రాజు,జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు..

# ఎల్లపూర్‌లో రైల్వే బ్రిక్స్ కంపెనీ కార్మికుల ఆందోళన

**లోకల్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్**



**హసన్ పర్తి, మే 27 (పీపుల్స్ డైరీ) :** హసన్ పర్తి మండలం ఎల్లపూర్‌లోని రైల్వే బ్రిక్స్ కంపెనీ వద్ద కార్మికులు గురువారం ఆందోళన చేపట్టారు. కంపెనీలో పనిచేస్తున్న సుమారు 30 మంది స్థానిక కార్మికులను తొలగించారని ఆరోపిస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. స్థానిక కార్మికులను విధుల నుంచి తొలగించి, ఒడిశా రాష్ట్రం నుంచి వచ్చిన కార్మికులను నియమించుకుంటున్నారని ఆందోళనకారులు ఆరోపించారు. గత 40 సంవత్సరాలుగా కంపెనీలో పని చేస్తున్న తమను పక్కన పెట్టడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. లోకల్ కార్మికులపై యాజమాన్యం వివక్షపూరిత వైఖరి అవలంబిస్తోందంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. తక్షణమే తొలగించిన స్థానిక కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, లోకల్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు.

# మహిళ వారోత్సవాలను విజయవంతం చేయండి



**ఏటూరు నాగారం మే 27 (పీపుల్స్ డైరీ) :** ములుగు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గీకురు భాగ్య మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న మరియు ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి అక్క, మహిళా జిల్లా అధ్యక్షురాలు మద్దెల నాగమణి సూచనల మేరకు గురువారం మధ్యాహ్నం 2:00 గంటలకి ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం లక్నవరం రోడ్డు పక్కన ఫంక్షన్ హాల్ మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా రానున్నారు. కావున జిల్లా నాయకురాలుఅన్ని మండలంలోని మహిళా నాయకురాలు గ్రామ నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం- ఎమ్మెల్యే మల్లారెడ్డి



**మేడ్చల్, మే (పీపుల్స్ డైరీ) :** మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి సహకారంతో మేడ్చల్ మున్సిపాలిటీకి చెందిన వాకిటి సాయి కుమార్ కి మంజూరైన రూ. 60,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కార్యాలయంలో లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ పేద మరియు అవసరమైన కుటుంబాలకు ఆర్థికంగా గొప్ప ఊరటనిస్తుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అందిస్తున్న ఈ సహాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఇలాంటి పథకాలు సమాజంలోని బలహీన వర్గాలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కీసర సర్కిల్‌లో జనగణన 2027 సర్వే పురోగతిపై సమీక్ష సమావేశం



**మేడ్చల్ మే 27 (పీపుల్స్ డైరీ):** కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ కార్యాలయంలో జనగణన 2027 సర్వే నిర్వహణపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు, కో-ఆర్డినేటర్లు మరియు సూపర్‌వైజరీ ఆఫీసర్లతో సమావేశమై ప్రస్తుతం క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే తీరు పై అధికారులు ఆరా తీశారు. కొన్ని కాలనీలలో సర్వే నిర్వహణలో సమస్యలు ఎదురవుతున్నట్లు గుర్తించిన అధికారులు, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించి సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. సర్వే పనులు సమర్థవంతంగా, వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణ ప్రజలు కూడా సెన్సస్ ఎన్యూమరేటర్లకు పూర్తి స్థాయిలో సహకరించి, జనగణన 2027 సర్వే విజయవంతంగా పూర్తి కావడానికి భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత, సూపర్‌వైజరీ ఆఫీసర్లు, కో-ఆర్డినేటర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి బ్యాట్మింటన్ పోటీల్లో ఆరే ప్రణవ్ సింహా ఎంపిక

**అమితానందంగా ఉంది తల్లిదండ్రులు : ఆరె లక్షణ ప్రవీణ్ కుమార్**



**నిజామాబాద్, మే ,27(పీపుల్స్ డైరీ) :** బ్యాట్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27 తేదీల్లో జిల్లా స్థాయి బ్యాట్మింటన్ ఎంపిక పోటీలు మోపాల్ ఫిట్నెస్ క్లబ్ లో నిర్వహించారు. అండర్-11, అండర్-13 బాలుర విభాగంలో బ్యాట్మింటన్ క్రీడాకారుడు ఆరె ప్రణవ్ సింహా పాల్గొని ప్రతిభ చూపి అండర్-11, అండర్-13 బాలుర విభాగాల్లో పాల్గొని జిల్లా స్థాయిలో ఎంపికయ్యాడని ఆరె ప్రణవ్ సింహా తల్లిదండ్రులు ఆరె లక్షణ ప్రవీణ్ కుమార్ (మెదక్ అడిషనల్ డి.ఆర్.డి. ఓ) బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విన్నర్ గా నిలిచిన ప్రణవ్ సింహాను నిజామాబాద్ జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కర్నాటి వాసు, వి. కిరణ్ కుమార్ అభినందించి రెండు జ్ఞాపికల్ని బహుకరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ మా కుమారుడు జిల్లా స్థాయిలో ఎంపిక కావడం అమితానందంగా ఉంది. రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణించే విధంగా సంపూర్ణ సహకారం అందించి మరింత ప్రోత్సహిస్తాం అని అన్నారు. తదనంతరం విజయ దంకా మోగించిన ప్రణవ్ సింహాను ఆరె శ్రీధర్ (దక్షిణ మధ్య రైల్వే సి.పి.ఆర్.ఓ), ఆరె మోహన్, రేగుల్ల దేవి ప్రసాద్, తీగల రఘు, క్రీడాకారులు, బంధుమిత్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ కోశాధికారి ఎం.సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రీల ఉపాధి సంక్షోభం..

**బిఎన్ఆర్కేఎస్ ఆత్మగౌరవ సభకు పిలుపు**



**మేడ్చల్ కీసర మే 27 (పీపుల్స్ డైరీ):** హైదరాబాద్ నగరంలో భవన నిర్మాణ రంగంలో ఆధునిక యంత్రాల వినియోగం పెరగడంతో సంప్రదాయ తాపీ మేస్త్రీలు, సెంట్రింగ్ కార్మికులు తీవ్ర ఉపాధి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని బిఎన్ఆర్కేఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు నిర్మాణ రంగానికి వెన్నెముకలా నిలిచిన వేలాది మంది కార్మికులకు ప్రస్తుతం పనులు తగ్గిపోవడంతో కుటుంబ పోషణ కూడా భారంగా మారిందన్నారు. నిర్మాణ రంగంలో యంత్రాల ఆధిపత్యం పెరగడం, కాంట్రాక్ట్ విధానాల్లో మార్పులు రావడం, కార్మిక సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కాకపోవడం వంటి కారణాలతో సంప్రదాయ కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని, సంక్షేమ బోర్డు ప్రయోజనాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించేందుకు జూన్ 8న మధ్యాహ్నం 12:30 గంటలకు హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "ఆత్మగౌరవ సభ" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తాపీ మేస్త్రీలు, సెంట్రింగ్ కార్మికులు, నిర్మాణ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను వినిపించనున్నారని చెప్పారు. కార్మికుల జీవనోపాధి, గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఈ సభ కీలక వేదిక అవుతుందని బిఎన్ఆర్కేఎస్ నాయకత్వం అభిప్రాయపడింది.

# స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్

**ఆర్మూర్, మే 27(పీపుల్స్ డైరీ) :** ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 8 మందిని కోర్టులో హాజరు పరచగా 7మందికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున 10000/-మొత్తం 70000/- రూపాయల జరిమానా తో పాటు ఒక్కరికి 1 నాలుగు రోజుల సాధారణ జర శిక్ష హానరబుల్ జె ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ సరళ రాణి విధించినారు. 1.వాహనదారులు తమ వాహనాలకు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. 2. వాహనదారులకు మోటార్ వెహికల నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు పెంచినదని, జైలుశిక్షలు కూడా పెంచినది,3. వాహనాల యొక్క ధ్రువపత్రాలు తమ దగ్గర ఉంచుకోవలెనని ఆయన సూచించారు.

# పూర్తి స్థాయిలో రోడ్డు విస్తరణ చేపట్టాలి

**సీతంపేట క్రాస్--హసన్పర్తి మండల కార్యాలయం వరకు పూర్తి స్థాయిలో రోడ్డు విస్తరణ చేపట్టాలి : మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్**



**హసన్ పర్తి, మే 27 (పీపుల్స్ డైరీ) :** హసన్ పర్తి మండలంలోని సీతంపేట క్రాస్ నుంచి మండల కార్యాలయం వరకు పూర్తి స్థాయిలో రోడ్డు విస్తరణతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు చేపట్టాలని రాష్ట్ర మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు.ప్రస్తుతం కొంత దూరం వరకు మాత్రమే రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, మొత్తం రహదారిని విస్తరించడంతో ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కలగడంతో పాటు రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా రాష్ట్ర నాయకులు, మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ సీతంపేట క్రాస్ నుంచి మండల కార్యాలయం వరకు సమగ్ర రోడ్డు విస్తరణ చేపట్టి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, పెంబర్తి సర్పంచ్ తాళ్లపెల్లి కుమారస్వామి, రాష్ట్ర కిసాన్ నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మారం తిరుపతి, బీజేపీ నాయకులు చకీలాం రాజేశ్వరరావు, దాసరి రాజు, చెల్పూరి శంకర్, కోయిడ రాజు, సురేష్, ఇమ్మడి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టెరాయిడ్స్ వినియోగంలో జాగ్రత్తలు అవసరం-మెడినోవా వైద్యులు

- **స్టెరాయిడ్స్ అధిక వినియోగంతో హిప్ జాయింట్లు దెబ్బతిన్న రోగికి మెడినోవా వైద్యులు విజయవంతమైన చికిత్స**



**మేడ్చల్ మే 27 (పీపుల్స్ డైరీ) :** ఆధునిక వైద్య సేవలను మేడ్చల్ పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు మరో క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. స్టెరాయిడ్స్ అధిక వినియోగం కారణంగా తుంటి భాగంలోని హిప్ జాయింట్లు దెబ్బతిన్న రోగికి చికిత్స అందించి తిరిగి సాధారణ జీవనానికి చేరుకునేలా చేశారు.హైదరాబాద్‌కు చెందిన 44 ఏళ్ల ఉమేష్ సింగ్ గత కొన్ని సంవత్సరాలుగా నడవడం, కూర్చోవడం, సాధారణ పనులు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన నడుము మరియు తుంటి భాగ నొప్పులతో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు మేడ్చల్ పట్టణంలోని మెడిసిటీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌కు చెందిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. రోగిని పరిశీలించిన ఆర్థోపెడిక్ మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ నిపుణుడు డా.యు.కార్తిక్ పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్కానింగ్ పరీక్షల్లో రెండు హిప్ జాయింట్లలో "అవాస్కులర్ నెక్రోసిస్" సమస్య ఉన్నట్లు గుర్తించారు. రక్త ప్రసరణ తగ్గిపోవడంతో ఎముక దెబ్బతినే ఈ సమస్య కారణంగా ఎడమ హిప్ జాయింట్ పూర్తిగా దెబ్బతిన్నట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో దెబ్బతిన్న ఎడమ హిప్ జాయింట్‌ను తొలగించి ప్రత్యేక ఇంప్లాంట్ అమర్చే విధంగా అత్యాధునిక పద్ధతిలో టోటల్ హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స అనంతరం రోగికి ఐసీయూ పర్యవేక్షణ, నొప్పి నియంత్రణ చికిత్స, ఫిజియోథెరపీ మరియు ప్రత్యేక పోషకాహార సంరక్షణ అందించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం మెరుగుపడి తిరిగి నడిచే స్థితికి చేరుకుని సాధారణ జీవనం కొనసాగిస్తున్నారని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా డా.యు. కార్తిక్ మాట్లాడుతూ, కోవిడ్ మహమ్మారి సమయంలో అధిక మోతాదులో స్టెరాయిడ్స్ వినియోగించడం వల్ల ఈ సమస్య ఏర్పడి ఉండవచ్చని వివరించారు. స్టెరాయిడ్స్‌ను వైద్యుల సూచనల మేరకు మాత్రమే పరిమిత మోతాదులో వాడాలని ప్రజలకు సూచించారు. తుంటి భాగం, నడుము నొప్పులు వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులను సంప్రదిస్తే సరైన నిర్ధారణతో మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.ఇలాంటి ఆధునిక ఆర్థోపెడిక్ మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ చికిత్సలు ఇప్పుడు మేడ్చల్‌లోనే అందుబాటులో ఉండటం ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి.గత రెండు మూడు సంవత్సరాలుగా పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపిన మెడినోవా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులకు రోగి ఉమేష్ సింగ్ మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తీవ్రమైన నడుం నొప్పి కారణంగా ఉపాధి కోల్పోయిన తాను ఇప్పుడు మళ్లీ సాధారణ జీవితాన్ని ప్రారంభించగలుగుతున్నానని రోగి ఆనందం వ్యక్తం చేశారు.

# సెంటర్ లైన్ డ్రైనేజీ కోసం రోడ్డు తవ్వారు...వేయడం మరిచారు

- **రోడ్డుకు మోక్షం ఎప్పుడు?**
- **నిత్యం ప్రజల ఇబ్బందులు అధికారులకు ఎన్నిసార్లు వినతులు చేసినా స్పందన కరువు**



**మేడ్చల్ మే 27 (పీపుల్స్ డైరీ) :** ప్రజల సౌకర్యార్థం చేపట్టిన సెంటర్ లైన్ డ్రైనేజీ పనులు ఇప్పుడు స్థానికులకు శాపంగా మారాయి. డ్రైనేజీ నిర్మాణం పేరుతో ప్రధాన రహదారిని పూర్తిగా తవ్విన అధికారులు, పనులు పూర్తయ్యాక రహదారి పునరుద్ధరణను మాత్రం పూర్తిగా విస్మరించారు. దీంతో నెలలుగా దెబ్బతిన్న రహదారిపై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ దారి ప్రస్తుతం గుంతలమయంగా మారింది. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతుండగా, పాదచారులు కూడా జాగ్రత్తగా నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వర్షాకాలంలో బురద, నీటి నిల్వల కారణంగా రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ప్రజలు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు, వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.( డ్రైనేజీ పనులు ప్రారంభించిన సమయంలో వేగంగా పనులు పూర్తి చేస్తామని హామీలు ఇచ్చిన అధికారులు, ఇప్పుడు రహదారి పునరుద్ధరణ విషయంలో మౌనం వహించడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. ప్రజల పన్నుల డబ్బుతో చేపట్టిన పనులు ప్రజలకే ఇబ్బందిగా మారడం దురదృష్టకరమని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లా కమిషనర్ ఆధ్వర్యంలో మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమం

- **బాల్కొండ మండలం బస్సాపూర్ గ్రామంలో 18 సీసీ కెమెరాలు ప్రారంభించిన పోలీస్ కమిషనర్**



**బాల్కొండ, మే 27(పీపుల్స్ డైరీ) :** బుధవారం మధ్యాహ్నం సమయంలో బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్సాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం యందు మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 18 సీసీ కెమెరాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఐపీఎస్. ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడము ఎంతో సంతోషమని , ఒక్క సీసీ కెమెరా అనేది 100 మంది పోలీసులతో సమానమని , సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలను సులభంగా గుర్తించి తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని , సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చని , నేరాల నివారణలో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణలో కూడా ఈ కెమెరాలు పోలీసులకు సహాయపడతాయని వివరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని , పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ సూచించారు. పోలీస్ శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలకు ప్రజలు ముందుకు వచ్చి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు వారి భద్రత కోసం సి సి కెమెరాలను పెట్టాలని చెప్పారు. ఇది వారి భాద్యత గా తీసుకోవాలి. నగల దుకాణాల యజమానులు తప్పనిసరిగా జజ కెమెరా లు పెట్టుకోవాలి. బస్సాపూర్ గ్రామంలో 18 కెమెరాలు పెట్టి సహకరించిన గ్రామ పంచాయతీ ను సీపీ అభినందించారు.ఈ సందర్భంగా బస్సాపూర్ గ్రామంలో డ్రగ్స్ నివారణ , సైబర్ క్రైమ్ పట్ల అవగాహన, రోడ్డు ప్రమాదాలను నివారణ కోసం అన్నీ రకాల జాగ్రత్త లు తీసుకోవాలని అన్నారు. పంటపొలాలలో ఎవరు కూడా మంటలు పెట్టారాదని , అందుకోసం మల్టీ పోటాషియం మందులు వాడినట్టుయితే భూ సాంద్రత బాగుంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎ. సి. పి. జె. వెంకటేశ్వర్ రెడ్డి , ఆర్మూర్ రూరల్ సి. ఐ జాన్ రెడ్డి , బాల్కొండ ఎస్. ఐ శైలందర్, బస్సాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ శ్రీరాంపూర్ సర్పంచ్ ఎర్రన్న , గ్రామ అభివృద్ధి సభ్యులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు

- **మాదకద్రవ్యాలకు బానిసైన వారికి డి-అడిక్షన్ కేంద్రంలో చికిత్స**
- **రోడ్డు ప్రమాదాల నివారణకు 'బ్లైండ్ స్పాట్స్'పై ప్రత్యేక దృష్టి సారించాలి-కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు**



**ఏటూరు నాగారం మే 27 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి డి-అడిక్షన్ కేంద్రంలో ప్రత్యేక చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్ మహేందర్ జి తో కలిసి కలెక్టర్ నార్కోటిక్ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రత అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, క్రయ విక్రయాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, జిల్లా, రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాలపై సమాచారం అంది ంచేందుకు ప్రజలు డ్రగ్స్ ఇన్ఫర్మేషన్ టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలని, ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన డ్రగ్స్ ఇన్ఫర్మేషన్ టోల్ ఫ్రీ నెంబర్ -- 1908 కు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరిగే ప్రమాదకర ప్రాంతాలు, మూల మలుపులను 'బ్లైండ్ స్పాట్స్'గా గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. వాహనాలు నడిపేవారు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు.కార్యక్రమంలో ఇంచార్జ్ ఆర్డిఓ ప్రతాప్, వరంగల్ నార్కోటిక్ ఈగల్ విభాగం డీఎస్పీ రమేష్ కుమార్, డీఈఓ సిద్ధార్థ రెడ్డి, ఐటీడీఏ డీడీ జనార్ధన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన ఎమ్మెల్యే

- **వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్.కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి మే 27 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి రూరల్ మండలంలోని ఎస్.ఎం కొత్తపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,తో కలిసి బుధవారం పరిశీలించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,. మంగళవారం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి లారీల కొరత లేకుండా చూడాలని త్వరితగతిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కటింగ్ లేకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు మరియు సంబంధిత అధికారులకు సూచించారు.మిల్లు యజమానులు ధాన్యం కట్టింగ్ అక్రమంగా చేసినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ డి.సి.ఓ మాలోతు వాళ్య నాయక్, రైతులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
గురువారం, 28 మే 2026
సంపుటి : 18, సంచిక : 86


# అక్రమ పశువుల రవాణాపై దూద్ గామ్ చెక్‌పోస్ట్ వద్ద ఆకస్మిక తనిఖీ

- బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాపై దూద్ గామ్ చెక్‌పోస్ట్ వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పోలీస్ కమిషనర్



**ఆర్మూర్, మే,27(పీపుల్స్ డైరీ) :** బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణాను అరికట్టేందుకు బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. మెండోరా పోలీస్ స్టేషన్ పరిధిలోని దూద్ గామ్ చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఇంటర్ డిస్ట్రిక్ బార్డర్ చెక్‌పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో మాట్లాడి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. రాష్ట్ర సరిహద్దుల ద్వారా అక్రమంగా పశువులను తరలించే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని , అనుమానాస్పద వాహనాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాల తనిఖీల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. రాత్రి వేళల్లో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించడం, బ్యారికేడ్లు, హెచ్చరిక లైట్లు వినియోగించడం , వాహనాలను సురక్షిత ప్రాంతాల్లో నిలిపి తనిఖీలు నిర్వహించడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. చట్ట విరుద్ధంగా పశువుల రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఆర్మూర్ ఎ.సి.పి వెంక టేశ్వర్ రెడ్డి , ఆర్మూర్ రూరల్ సి.ఐ జాన్ రెడ్డి , మెండోరా ఎస్. ఐ సుహాసిని, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# క్లినిక్ "సీజ్" చేసిన ఆగని వైద్యం.. కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్

- అమాయకుల ప్రాణాలతో చెలగాటం..
- మెడలో చేతస్కోప్ చేతిలో బిపి మీటర్ తో చలామణి..
- కేసులు నమోదైన పట్టించుకోని పోలీసులు.
- చర్చనీయాంశంగా మారిన నకిలీ వైద్యుల నిర్వాకం..



**ఆర్మూర్, మే ,27(పీపుల్స్ డైరీ) :** ప్రపంచం కంప్యూటర్ యుగంలో పయనిస్తున్నప్పటికీ తెలిసి తెలియని అమాయకులు ఏదో ఒక విధంగా మోసపోతూనే ఉన్నారు నేటి ప్రజలు... ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో సైతం ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరంగా భావించవచ్చు. పట్టణంలోని కమలా నెహ్రూ కాలనీలో గత కొంత "కాలంగా ప్రియాంక, భారతి క్లినిక్ లను ఏర్పాటు చేసుకొని వైద్యం అందిస్తున్నారు. ఎలాంటి మెడిసిన్ చదివి అర్హత కలిగిన సర్టిఫికెట్ లేకున్నప్పటికీ శస్త్ర చికిత్సలు చేయడం, మహిళలను తమ ఇష్టం వచ్చిన రీతిలో తాకుతూ వైద్యం అందించడం జరుగుతుంది. ఎలాంటి సర్టిఫికెట్ లేకుండా నకిలీ డాక్టర్లు చలమణి అవుతూ వచ్చిరానీ వైద్యం చేస్తున్నారు. కొందరు బాధితులు రోగాలు నయం కాక అనారోగ్యానికి గురై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు ఉన్నాయి. అయితే 06/04/2026 నాడు రోజున విచారణ చేసిన వైద్యాధికారులు క్లినిక్ లను సీజ్ చేసి పోలీస్ అధికారులకు రిపోర్ట్ ను అందజేశారు. కానీ పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి భయంకరమైన పరిస్థితులలో బాధితులకు వైద్యం అందించడం నేరమని వైద్యాధికారులే చెబుతున్నప్పటికీ కేసులు చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే నిర్లక్ష్యం వహించడం వెనుక కారణాలేంటో అర్థం కావడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. గతంలో క్లినిక్ నిర్వాహకుడు సమీర్ రాయ్ పై ఫిర్యాదు రావడంతో ఎఫ్ఆర్ నమోదు చేసి కోర్టుకు పంపించిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ మళ్లీ అదే రీతిగా వైద్యం అందించడంతో స్థానికులు ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా క్లినిక్ నిర్వాహకులు ఎయిడ్స్ రోగికి సైతం వైద్యం చేసినట్లు తెలిసింది. ఈ విషయంపై వైద్యాధి కారులు విచారణ చేస్తున్నట్లు సమాచారం. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఎంహెచ్ఓ తీవ్రంగా పరిగణించడంతో ప్రియాంక, భారతి క్లినిక్లను పోలీసుల సమక్షంలో సీజ్ చేశారు. కానీ నిర్వాహకులు దానిని పట్టించుకోకుండా భారతి క్లినిక్ నిర్వాహకుడు జుగ్గల్ రాయ్ మళ్లీ వెనకాల డోర్ తెరిచి వైద్యం అందిస్తున్నారు. ఈ విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించాల్సిన అధికారుల నిర్లక్ష్య వైఖరిని ప్రశ్నిస్తున్నారు. వెంటనే అనుమతి లేని క్లినిక్లను తొలగించి నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతుల శ్రమను దోచుకుంటున్న మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్



**ఆర్మూర్, మే 27(పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆర్మూర్ పట్టణంలోని డిగ్రీ కాలేజ్ దగ్గర ఉన్న వరి కుప్పల ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించిన తర్వాత ధాన్యాన్ని అమ్ముకోవడానికి కూడా నానా తండాలు పడాల్సి వస్తుంది అని అన్నారు దాదాపు 25, 30 రోజులు కుప్పలు పోసినప్పటికీ వడ్లు కాంట కాకపోవడంతో అకాల వర్షానికి తడిసే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతూన్నారు దొడ్డు వడ్లు వేసినందుకుగాను ప్రభుత్వం దొడ్డువాడ్లు కొనకపోవడంతో రైస్ మిల్లర్లు క్వింటాలకు 12,1/2కేజీ లు తరుగు పేరుతో రైతుల శ్రమను దోచుకుంటున్నారని అన్నారు ఒకవైపు వర్షం పడితే ధాన్యం తడిసిపోయి మొలకలు వస్తాయని భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారు కౌలు రైతులు పెట్టిన పెట్టుబడి ఎల్లక అన్నము రామచంద్ర అంటూ అప్పుల భారీ నుంచి బయటపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు తక్షణమే ప్రభుత్వం రైతులకు పరుగు లేకుండా తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నామని అన్నారు రైస్ మిల్లర్లు ఇంత తరుగు తీస్తున్న అధికారులు చోద్యం చూస్తూ కూర్చున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే రైతుల శ్రమను దోచుకోకుండా రైస్ మిల్లర్లకు చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు ఆర్మూర్ మండల కన్వీనర్ కూతాడి ఎల్లయ్య, రైతులు జనపల్లి నడిపి రాజన్న చిట్టి శ్రీనివాస్, కుంట చిన్న రాజన్న, కుమ్మరి అనిల్, చిట్టి పోతన్న, ధర్మపురి తదితరులు పాల్గొన్నారు

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం.. బక్రీద్ వేళ పటిష్ట నిఘా!

- సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి
- పాత నేరస్థులపై నిఘా పటిష్టము చేయాలి
- చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరామముగా దాడులు నిర్వహణ , అవసరం అయితే పి.డి యాక్ట్ నమోదు



**నిజామాబాద్, మే 27( పీపుల్స్ డైరీ) :** పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై ఆర్మూర్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్., సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమావేశంలో ఆర్మూర్ డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు , ఎస్ హెచ్ ఓ లు , ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ

సమావేశం ప్రారంభంలో రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , చెక్ పోస్ట్ ల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు, చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ మరియు గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ , గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే పేకాట , గుట్కా , ఇసుక, ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్మూర్ ఏ.సి.పి జె. వెంకటేశ్వర్ రెడ్డి, సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీ అంజయ్య , ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ పి. సత్యనారాయణ , భీంగల్ సి.ఐ పొన్నం సత్యనారాయణ , ఆర్మూర్ రూరల్ సీ.ఐ జాన్ రెడ్డి , భీంగల్ ఎస్.ఐ సి.హెచ్ తిరుపతి , మంప్కాల్ ఎస్.ఐ శ్రీ కిరణ్ పాల్, మెండోరా ఎస్.ఐ జె.సుహాసిని, ఏర్గట్ల ఎస్.ఐ పి.రాజేశ్వర్ , బాల్కొండ ఎస్.ఐ కే. శైలేందర్, కమ్మర్ పల్లి ఎస్.ఐ జి.అనిల్ రెడ్డి , మోర్తాడ్ ఎస్.ఐ బి.రాము , వేల్పూర్ ఎస్.ఐ .బి. సంజీవ్ , నందిపేట్ ఎస్.ఐ శ్యామ్ రాజ్ , ఆర్మూర్ ఎస్.ఐ-1 శ్రీ రజనీకాంత్ , ఆర్మూర్ ఎస్. ఐ -2 శ్రీ కే. వినయ్ కుమార్, ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిలుగు, జనుము విత్తనాల పంపిణీ



**మేడ్చల్ మే 27 (పీపుల్స్ డైరీ) :** వ్యవసాయ రంగంలో పెరుగుతున్న పెట్టుబడి భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలు కొంత ఊరటనిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు జిలుగు, జనుము విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై విత్తనాలను స్వీకరించారు. కార్యక్రమంలో సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతికతను వినియోగించి సాగు చేపడితే మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం అమలు చేస్తున్న పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం విత్తనాలు, ఎరువులు, కార్మిక వ్యయాలు పెరిగిన పరిస్థితుల్లో సబ్సిడీపై విత్తనాల పంపిణీ రైతులకు ఆర్థికంగా కొంత ఉపశమనం కలిగిస్తోందని రైతులు పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఈ విధమైన సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పన్నాల బుచ్చిరెడ్డి, డైరెక్టర్లు కె. అంజిరెడ్డి, మల్లేశ్, ధర్మనాయక్, వ్యవసాయ అధికారులు ఏఓ మాధవీలత, ఏఈవో మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రైతులకు అవసరమైన అన్ని రకాల వ్యవసాయ సహకారం అందించేందుకు సంఘం నిరంతరం కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# బక్రీద్ భద్రతా ఏర్పాట్లపై సమీక్ష

### బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించిన సీపీ గౌష్ ఆలం



**జమ్మికుంట:మే 27 పీపుల్స్ డైరీ :** జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బిజిగిరి షరీఫ్ దర్గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం మంగళవారం సందర్శించారు. దర్గాకు చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ ప్రతినిధులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం, రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని దర్గా పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను సీపీ స్వయంగా పరిశీలించారు. పండుగ రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు. దర్గా ప్రాంగణంలో ఉన్న సీసీ కెమెరాలను, వాటి పనితీరును నిశితంగా పరిశీలించిన ఆయన, భద్రత విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని ఆదేశించారు. పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీపీ గౌష్ ఆలం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు రామకృష్ణ వెంకట్ స్థానిక పోలీస్ అధికారులు, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ గౌష్ ఆలం



**జమ్మికుంట, మే 27పీపుల్స్ డైరీ :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం మంగళవారం జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు చేరుకున్న సీపీకి ఇన్స్పెక్టర్ రామకృష్ణ పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. కీలక ఆదేశాలు మరియు సూచనలు:సాంకేతికత వినియోగం:లి తెలంగాణ పోలీసులు ప్రవేశపెట్టిన జజుచీూ - 2.0, TS-COP, ఈ-సాక్ష్య, సైబర్ క్రైమ్ టూల్స్, బాడీ వార్న్ కెమెరాల వంటి ఆధునిక సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై సిబ్బంది పూర్తి పట్టు సాధించి, రోజువారీ విధుల్లో వాటిని విరివిగా ఉపయోగించాలని ఆదేశించారు. కేసుల త్వరితగతిన పరిష్కారం:లి స్టేషన్‌లోని రికార్డులను, ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామ పోలీస్ వ్యవస్థ:లి జమ్మికుంట పరిధిలోని గ్రామాలను సెక్టార్లు, సబ్-సెక్టార్లుగా విభజించి గ్రామ పోలీస్ అధికారులను కేటాయించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్:లి సైబర్ నేరాలపై అవగాహన పెంచాలని, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. సిబ్బందికి సూచనలు:లి పోలీస్ సిబ్బంది విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని.. రిసెప్షన్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను సక్రమంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, రూరల్ ఇన్స్పెక్టర్ వెంకట్, మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు చీరల పంపిణీ



**జమ్మికుంట మే 27,పీపుల్స్ డైరీ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం మున్సిపల్ చైర్మెన్ శ్రీ మొలగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మహిళ సంఘాలలోని సభ్యులకు, సంఘంలో లేని మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు ప్రతి వార్డులలో చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాన్సిలర్స్ మొలుగు ప్రణీత, చుంచు రమాదేవి సి ఎల్ అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు సరళ, విజయ, మాలతిలతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ గౌష్ ఆలం**



**జమ్మికుంట:మే 27పీపుల్స్ డైరీ :**జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాగంపేట, కోరపల్లి గ్రామ శివార్లలో ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాలను సందర్శించిన ఆయన, అక్కడ రికార్డులను పరిశీలించి భద్రతా చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక అక్రమ రవాణా జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చట్టాన్ని అతిక్రమించి అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, బాధ్యతాయుతంగా పనిచేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, వెంకట్ స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చల్లగా చూడమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి



**భీమదేవరపల్లి మే 27(పీపుల్స్ డైరీ ) :**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి నోముల సమ్మయ్య కుటుంబికులు ఏడంతురాల బోనం, గోపగొని వెంకటయ్య కుటుంబీకులు, మాత బోనం గంగారపు ఎల్లయ్య కుటుంబీకులు అమ్మవారికి సమర్పించారు.. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు చింతరాజు మాట్లాడుతూ ప్రతి ఏటా అమ్మవారికి భక్తి పెద్దలతో బోనం సమర్పిస్తున్నామని, ముందుగ అమ్మవారికి కళ్యాణం నిర్వహించి, సాయంత్రం ఏడంతరాల బోనం సమర్పిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## పినరయి విజయన్ నివాసం వద్ద ఈడీ దాడులను వ్యతిరేకిద్దాం

**సిపిఎం పార్టీ ఇల్లంతకుంట మండల కార్యదర్శి రాము.**



**ఇల్లంతకుంట. మే 27పీపుల్స్ డైరీ :** ఈరోజు ఇల్లంతకుంట మండల కేంద్రంలో రాము మాట్లాడుతూ, బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ డి, సిబిఐ, ప్రభుత్వ రంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నాయని విమర్శించారు. కేరళ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీతో చేతులు కలిపి. పినరయి విజయన్ రాజకీయంగా ఎదుర్కోలేకనే ఈడీ దాడులు నిర్వహిస్తోందని ఆయన విమర్శించారు. పోలీసులు సిపిఎం ప్రధాన కార్యదర్శి వీ. ఛా. బేబీ, పొలిట్ బ్యూరో సభ్యుడు విజూ కృష్ణన్ తదితర నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఢిల్లీ పోలీసుల అమానుషత్వం నశించాలి! ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ

**కాంగ్రెస్ నాయకుడు మ్యాక వంశీ**



**భీమదేవరపల్లి మే 27(పీపుల్స్ డైరీ ) :** మండలంలోని ముత్తారం గ్రామంలో బెల్ట్ షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని గ్రామ కాంగ్రెస్ నాయకుడు మ్యాక వంశీ తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం ముత్తారంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక మద్యం దుకాణాల నిర్వహణ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్ షాపులను రాత్రి 10 గంటల వరకు నిర్వహించాల్సి ఉండగా, స్థానికంగా రాత్రి 9 గంటలకే మూసివేస్తున్నారని మండిపడ్డారు. వైన్ షాపులు ముందస్తుగా ముగించి, ఆ తర్వాత బెల్ట్ షాపుల ద్వారా అక్రమంగా, అధిక ధరలకు మద్యం విక్రయాలు సాగిస్తున్నారని ఆయన విమర్శించారు. గ్రామంలో విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపుల కారణంగా గ్రామీణ యువత మద్యం బారిన పడుతున్నారని, దీనివల్ల వారి భవిష్యత్తు నాశనమవుతోందని వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్, పోలీసు అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ముత్తారం గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేసి, యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించాలి

- **రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి- జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు**



**ఏటూరు నాగారం మే 27 (పీపుల్స్ డైరీ) ?** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. బుధవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని పి.ఏ.సి.ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం విధానం, తేమ శాతం నమోదు, రికార్డుల నిర్వహణ, ధాన్యం నిల్వ విధానం తదితర అంశాలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు తాగునీరు, నీడ, వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటు చేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం వేగంగా కొనుగోలు చేసి, కొనుగోలు అనంతరం ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల్లో తగిన టార్పాలిన్లు, కవర్లు సిద్ధంగా ఉంచాలని, ధాన్యం తడవకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం కారణంగా రైతులు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, రైతులకు డబ్బుల చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ఎటువంటి మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం క్రిష్ణవేణి, సంబంధిత శాఖల అధికారులు, పి.ఏ.సి.ఎస్ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్ర సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన బిఆర్ఎస్ సర్పంచులు

- **గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందించండి..!**
- **గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించండి.!!**
- **అక్కన్నపేట సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు,భూక్య కృష్ణ నాయక్.**



**హుస్నాబాద్ టౌన్ : (పీపుల్స్ డైరీ) మే 27 :** గ్రామ పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటు అందించి ప్రత్యేక నిధులు కేటాయించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపే విధంగా కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ ను అక్కన పేట బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ లు బుధవారం మినిస్టర్ క్వార్టర్స్ లో కలిశారు. అనంతరం అక్కన్నపేట మండల సర్పంచ్లు ఫోరం అధ్యక్షులు భూక్య కృష్ణ నాయక్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నటువంటి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అంతే తప్ప వీరిలో వేరే ఉద్దేశం లేదని ఆయన అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం తోడ్పాటు అందించాలని, గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలనే ఉద్దేశంతోటి మంత్రి ని కలవడం జరిగిందని, అనేక గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంగన్వాడి సెంటర్లకు కూడా పక్కా భవనాలు లేక పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అటు తండాలలో కూడా రోడ్ల సౌకర్యం సరిగ్గా లేదని వాటికి కూడా నిదులు కేటాయించాలని అన్ని విధాలుగా నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే గ్రామాలలో ఉన్న సమస్యలు తీర్చినట్లయితే మరింత ముందుకు వెళ్లే వీలుంటుందని అందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ను కలవడం జరిగిందని కృష్ణ నాయక్ అన్నారు దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించాడని అభివృద్ధికి తోడ్పాటు అందిస్తారని హామీ ఇచ్చినట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కట్కూర్ సర్పంచ్ బాలరాజు, జనగాం సర్పంచ్ బొడ్డు ఈశ్వర్,కేశవ్ నాయక్ తండా సర్పంచ్ లావుడియా సులోచన దేవన్ నాయక్,మాలోతు మనీ కనుక నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అందించడమే లక్ష్యం..

- **జూన్ మొదటి వారంలో కవిత చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ.**
- **పాంచజన్యంతో పేదలకు న్యాయం చేస్తాం...**
- **టిఆర్ఎస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ జెండా పండుగ ఇన్చార్జి పూరెల్ల శ్రావణ్ కుమార్ గౌడ్**




**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) మే 27 :** తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టిఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ జెండా పండుగ ఇన్చార్జి శ్రావణ్ కుమార్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ లో పార్టీ జెండా గద్దె నిర్మాణం కోసం నాలుగు ప్రదేశాలను పరిశీలించి మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసామని, వాటిలో ఒక చోట జెండా గద్దె ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. జూన్ మొదటి వారంలో జెండా గద్దెను ఏర్పాటు చేసి పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుల ఆకాంక్షల సాధనే తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి గుండెకాయగా ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన గుడాటిపల్లి, తెనుగుపల్లి గ్రామాల భూ నిర్వాసితులకు ఇప్పటికీ పూర్తి పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా కొందరిపై కేసులు కొనసాగుతున్నాయని, భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పార్టీ ప్రకటించిన “పాంచజన్యం”లో భాగంగా ప్రజలకు ఐదు ప్రధాన హామీలను అందిస్తున్నామని తెలిపారు. అందులో ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతులకు గిట్టుబాటు ధరతో పాటు పంట కొనుగోళ్లలో ప్రభుత్వ హామీ, సాగునీటి సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం వంటి అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలను జెండా పండుగ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం రెండూ గౌరవెల్లి ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో దివంగత వైఎస్సార్ గౌరవెల్లి ప్రాజెక్టును 1.4 టీఎంసీలతో ప్రారంభించగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మాజీ సీఎం కేసీఆర్ దాన్ని 8.4 టీఎంసీలకు విస్తరించి నప్పటికీ రైతులకు పూర్తిస్థాయిలో నీరు అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చినా అమలులో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజ కవర్గ టిఆర్ఎస్ పార్టీ నాయకులు బెజ్జంకి సంజీవ్, అంబాల వెంకటేష్, కొమ్మల కుమార్, రాగటి సందీప్, యువజన ప్రతినిధులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాబెల్లి లలితక్క 27వ వర్ధంతి



**హుస్నాబాద్. టౌన్: (పీపుల్స్ డైరీ) మే 27 :** హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ గాన కోకిల, మలి దశ తెలంగాణ ఉద్యమ అమరురాలు బెల్లి లలితక్క 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఘనంగా నివాళులు అర్పించారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బెల్లి లలితక్క పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఆమె అమరత్వంతో తెలంగాణ ఉద్యమం మరింత బలపడిందన్నారు. మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ లలితక్క తెలంగాణ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారని, గుట్కా, సారా, వ్యభిచారం వ్యతిరేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. జేఏసీ కో కన్వీనర్ ద్యాగల సారయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బెల్లి లలితక్క సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం లో హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ దండి లక్ష్మి, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు కేడం లింగ మూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, వంగ వెంకట్రాంరెడ్డి, గడిపే మల్లేష్,పందిళ్ల శంకర్, బసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,బండి పుష్పరాజగోపాల్ రావు ,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, మెతుకు కొమురయ్య, నాంపల్లి సమ్మయ్య, వొసకుల సుధాకర్, ఏనుగు మల్లారెడ్డి, అబ్బరబోయిన రవీందర్, ఎదులాపురం తిరుపతి, రాంచంద్రం, మల్లికార్జునరెడ్డి ,కన్నోజు రామకృష్ణ, శేషు, రవీందర్ గౌడ్,భాస్కర్ నాయక్, మండల జంపన్న, మండల సురేందర్, చెప్యాల ప్రకాశ్, వేముల జగదీశ్, మురళి,తొందూరి ఎల్లయ్య,ప్రవీణ్,కుమారస్వామి,రావుల రమేష్,జగదీశ్వర్, కొంరెల్లి, పత్తేం రమేష్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## పురుషుల పొదుపు సమితి అధ్యక్షులుగా..

**మూడోసారి రవీందర్ గౌడ్ ఎన్నిక-**



**సైదాపూర్ మే 27 ( పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ పురుషుల పొదుపు సమితి 25వ రజితోత్సవ సమావేశానికి సమితి అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో సైదాపూర్ పురుషుల పొదుపు సంఘం సమితి అధ్యక్షునిగా మూడోసారి పైడిపల్లి రవీందర్ గౌడ్ ను ఉపాధ్యక్షులుగా ముత్యాల ఓదెలు ను ఏకగ్రీవ ఎన్నిక చేయడం జరిగిందని ఈ సమావేశంలో సిడిఎఫ్ అధ్యక్షులు జయప్రద డివో రాజశ్రీ వివిధ గ్రామాల సంఘాల అధ్యక్షుడు మాధవరెడ్డి. సంపత్ రెడ్డి. కొత్తకొండ అమరేందర్ రెడ్డి. సమితి ఉపాధ్యక్షులు చంచల దిలీప్. గంగిశెట్టి శ్రీకాంత్. వామసాని వేణు. ముత్యాల ఓదేలు. ఆలేటి శ్రీనివాస్. కోడెం సురేష్. పర్యవేక్షకులు తిప్పారపు రమేష్. మాజీ సమితి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి. వాసుదేవ రెడ్డి. రమేష్. శ్రీనివాస్. సంఘాల గణకులు మరియు సమితి గణకులు అనగోని వీరన్న. తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం సహించం!





**తడి-పొడి చెత్త వేర్వేరుగా సేకరణ తప్పనిసరి**

**ఊర చెరువు రిటైనింగ్ వాల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి**

**హనుమకొండ కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి ఆదేశం**

**మట్టెవాడ, మే 27 (పీపుల్స్ డైరీ) :** నగరంలోని పలు ప్రాంతాల్లో హనుమకొండ జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి బుధవారం ఆకస్మికంగా సందర్శించి అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ముందుగా గోపాలపూర్ ఊర చెరువు వద్ద ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఊర చెరువు డీసిల్టేషన్ టెండర్లు పూర్తయిన నేపథ్యంలో వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలం ప్రారంభానికి ముందే చెరువును పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని సూచించారు. అదేవిధంగా 56వ డివిజన్‌లోని గోపాలపూర్ ఊర చెరువు సమీపంలో "వేస్ట్ టు ఆర్ట్" కార్యక్రమంలో భాగంగా చెత్త వేస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. చెత్త లేకుండా పరిశుభ్రంగా, సుందరీకరణతో తీర్చిదిద్దిన ప్రాంతాలను పరిశీలించి నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. అనంతరం 53వ డివిజన్ ఆదర్శ నగర్‌లో విండో కంపోస్టింగ్ ప్రక్రియను పరిశీలించారు. బాలసముద్రంలో ఉన్న వెహికిల్ షెడ్, సెకండరీ ట్రాన్స్‌ఫర్ స్టేషన్లను తనిఖీ చేశారు. డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం తగిన స్థాయిలో జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా తడి--పొడి చెత్త వేర్వేరుగా సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత జవాన్లు, ఇన్‌స్పెక్టర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలసముద్రంలోని వర్మీ కంపోస్టింగ్ యూనిట్, విండో కంపోస్ట్, బయో కంపోస్ట్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్, బయో కంపోస్ట్ యూనిట్లు 100 శాతం సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బయో మిథనైజేషన్ ప్లాంట్‌ను కూడా సమర్థవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీల్లో సీఎంఓహెచ్ డాక్టర్ రాజారెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, డీఈ హర్షవర్ధన్, సూపర్వైజర్ నరేందర్, ఎస్సై భాషానాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రంగనాథ స్వామికి పంచామృతాభిషేకం

**మట్టెవాడ, మే 27 (పీపుల్స్ డైరీ) :** వైశాఖ శుద్ధ ఏకాదశి బుధవారం హస్తా నక్షత్రములో బ్రహ్మ ముహూర్తము నందు వరుణ దేవుని అమృతాక్షింతలతో శ్రీ రంగనాథ స్వామివారికి పంచామృతములతో అభిషేకం, ప్రత్యేక పూజలు ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు ప్రాతః కాలమందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గోషికొండ శకుంతల సుధాకర్, ధర్మకర్తలు నీలం అరుణ శ్రీనివాస్, పల్లకొండ రాజమణి రమేష్, మేడుకుర్తి లోకేష్ రేణుక, పిట్టల కోటేశ్వర్, మాజీ ఎమ్మార్వో కుసుమ సత్యనారాయణ దంపతులు, కట్కూరి సత్యనారాయణ రెడ్డి దంపతులు, మాజీ దేవాలయ కో కన్వీనర్, ఆకెన వెంకటేశ్వర్లు, తలకోటి రమేష్, శ్రీరాముల పుష్పలీల, ఓని రజిత, సీత, గుమలాపురం ఉప్పలయ్య, దూడం రాజు, శ్రావణకుమార్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ



**కేసముద్రం, మే 27 (పీపుల్స్ డైరీ) :** సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండే లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం ఆధ్వర్యంలో లయన్ మారగాని కృష్ణ కుమారుడు మారగాని సత్య కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లని మజ్జిగ పంపిణీ చేసి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవే తమ లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో లక్కాకుల సత్యనారాయణ, రాపాక కుమారస్వామి, రుద్ర శ్రీకాంత్, చల్లమల్ల కిరణ్ కుమార్, చింత కరుణాకర్, ముదిరెడ్డి శ్రీనివాస్, మడిపెద్ది వెంకటేష్, మారగాని శ్రీధర్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వడదెబ్బతో గేదెల కాపరి మృతి



**గోవిందరావుపేట, మే 27 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి పసర గ్రామానికి చెందిన వడదెబ్బతో గేదెల కాపరి నడికుదురు సుబ్బారావు(67) మంగళవారం సాయంత్రం మృతి చెందారు, సుబ్బారావుకు చెందిన గేదలను మేపు కుంటూ పాలు అమ్ముకొని జీవనం కొనసాగించేవాడని 26 మధ్యాహ్నం ఇంటికి చేరుకున్న సుబ్బారావు ఎండ తీవ్రతగా ఉంది తలనొప్పిగా ఉందని కుటుంబ సభ్యులకు తెలియజెసి మంచంలో పడుకున్నాడు. సాయంత్రం 6 గంటలైనా సుబ్బారావు లేవకపోవడంతో కుటుంబ సభ్యులు సుబ్బారావు స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యుల ఆందోళనతో ఇంటికి ఇరువైపుల వారిని పిలవగా సుబ్బారావు పరిస్థితిని గమనించిన వారు మృతి చెందడం జరిగిందని తెలియజేయడంతో సుబ్బారావు కుటుంబంలో ఒకేసారిగా విషాదచాయలు అలు ముకున్నాయి, గేదలు కాల్చుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న సుబ్బారావుకు భార్యకుమార్తె కుమారుడు ఉండగా కుమార్తె చనిపోవడం జరిగిందని పలువురు తెలియజేశారు, సుబ్బారావు మృతి చెందిన వార్త వినగానే పలువురు సుబ్బారావు భౌతిక గాయాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు, ఏదేమైనాప్పటికీ పెద్ద దిక్కు కోల్పోయిన సుబ్బారావు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేసి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# కంకర పోశారు... రోడ్డు పోయడం మరిచారు!

## గ్రామస్తుల ఆవేదన



**కేసముద్రం, మే 27 (పీపుల్స్ డైరీ) :** రోడ్డు వేయడానికి కంకర పోసి నెలలు గడుస్తున్నా, పైనుంచి తారు పోయడం మరిచారని గ్రామస్తులు వాపోతున్నారు. కేసముద్రం మండలంలోని అర్పణపల్లి లో ప్రధాన రహదారి పరిస్థితి ఇది. గ్రామంలో రోడ్డు నిర్మాణం కోసం కాంట్రాక్టర్ కంకర పోసి వెళ్లారు. రోలర్‌తో చదును చేసినా తారు, బీటీ రోడ్డు వేయకుం డా పనులు నిలిపివేశారు. దీంతో వాహనాలు వెళ్లేటప్పుడు కంకర రాళ్లు ఎగిరి ఇళ్లలో పడుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు వెంబడి ఉన్న ఇళ్లలోకి రాళ్లు ఎగిరి పడుతున్నయి పిల్లలు బయట ఆడుకోవాలంటే భయపడుతున్నారని, వృద్ధులు ఇంట్లోంచి బయటకు రాలేకపోతున్నారని గ్రామస్తులు తెలిపారు. దుమ్ము, ధూళితో శ్వాసకోశ సమస్యలు వస్తు న్నాయని వాపోయారు. అధికారుల నిర్లక్ష్యం: కంకర పోసి నెలలు గడుస్తున్నా పనులు ఎందుకు పూర్తి చేయడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## నవభారత నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ : బుచ్చిరెడ్డి



**శాయంపేట, మే 27 (పీపుల్స్ డైరీ) :** ఆధునిక భారతదేశ నిర్మాణానికి మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం నెహ్రూ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ17 సంవత్సరాలు దేశ ప్రధానిగా ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద పరిరక్షణ కోసం నెహ్రూ కృషి చేశారన్నారు. పంచశీల ప్రబోధకుడిగా, అలీనోద్యమ పితామహుడిగా, పంచవర్ష ప్రణాళికల ప్రాణదాతగా చరిత్ర సృష్టించాడన్నారు. నవభారతావనికి శాస్త్రీయ దృష్టి కల్పిస్తూ, శాస్త్ర, సాంకేతిక ప్రగతికి నెహ్రూ పునాదులు వేశారని, సాగునీటి ప్రాజెక్టులు, కర్మాగారాలు ఆధునిక దేవాలయాలుగా అభివర్ణించిన దార్శనికుడు నెహ్రూ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, డిసిసి ఉపాధ్యక్షుడు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, నాయకులు చిందం రవి, డీటి రెడ్డి, మామిడిపల్లి సాంబయ్య, మారపల్లి కట్టయ్య, మసికే కుమారస్వామి, పల్లెబోయిన రాజు, వినుకొండ శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలు గడిచినా... పూర్తికాని రోడ్డుపనులు

**ఆగమేఘాలపై రోడ్డు కిరువైపులా మోరం పనులు - సర్వీస్ రోడ్డుసక్రమంగా లేక రాత్రి వేళలో ప్రమాదాలు**



**గోవిందరావుపేట, మే 27 (పీపుల్స్ డైరీ) :** మండల పరిధి 163 వ జాతీయ రహదారి నుండి రాఘవపట్నం ఇప్పలగడ్డ మేడారం క్రాస్ రోడ్డు వరకు మేడారం జాతర ముందు ఆగమేఘాలపై అంతంత మాత్రమే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టి నాలుగు నెలలు గడిచిన తొమ్మిది కల్వర్టుల పనులు డ్యాం పని నత్త నడకగా సాగుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, రో డ్యాం పక్కన సర్వీసు రోడ్డు సరిగా లేక అనునిత్యం ఎంతోమంది వాహనదారులు ప్రమాదాల గురి అవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, మేడారం జాతర సమీపిస్తుండగా పంచాయతీరాజ్ శాఖ నుండి రాఘవపట్నం దయ్యాలవాగు బ్రిడ్జికి ఇరువైపులా రెండు స్లాబ్ కలవట్లేదు నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలు, 9 కల్వర్టుల నిర్మాణం మొండి ఒర్రె వద్ద నాలుగు వరసల పైపులతో రోడ్డు నిర్మాణం పనులు చేపడుతున్న క్రమంలో సంబంధిత గుత్తి గారు సర్వీసు రోడ్డు వేయకుండా పంట పొలాల్లోని మట్టి తీసి రోడ్డు లాగా వేయడంతో వచ్చి పోయే వాహనాలు బురదలో టాటా మ్యాజిక్ వాహనాలు బురదలో దిగబడిపోయి అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామనివాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, అంతేకాకుండా ద్విచక్ర వాహనదారులు కూడా సర్వీస్ రోడ్ సరిగా లేకపోవడంతో అనేక ప్రమాదాల గురవుతున్నామని సంబంధం శాఖ అధికారులు పని వద్ద పరువు పర్యవేక్షణ కొరవడి చుట్టపు చూపుగా వచ్చి పోవడంతో పనులు ముందుకు సాగుతున్న సాగడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, 9 కల్వర్టుల నిర్మాణం పనులు రోడ్డు డ్యామ్ పనులు పూర్తిగా కాకపోవడంతో జూన్ నెలలో రాఘవపట్నం నుండి జాతీయ రహదారికి వెళ్లాలంటే పలు ఇబ్బందులకు కావాల్సి వస్తోంది.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటా



**శాయంపేట, మే 27 (పీపుల్స్ డైరీ) :** శాయంపేట మండలంలోని పెద్దకొడేపాక గ్రామంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో అబ్బు జనార్ధన్ రెడ్డి, అబ్బు రాజిరెడ్డి, అబ్బు మల్లారెడ్డిలకు చెందిన ఇళ్లు, వరి గడ్డి, వ్యవసాయ పనిముట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు, అధికారులను సూచించారు.అలాగే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేవెంట తహసీల్దార్,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



**శాయంపేట, మే 27, (పీపుల్స్ డైరీ) :** కష్టాల్లో ఉన్న ఓ నిరుపేద కుటుంబానికి సామాజిక సేవకులు అండగా నిలిచారు. పక్షవాతం కారణంగా రెండేళ్లుగా మంచానికే పరిమితమైన మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన అలవాల రాజు కోమాలోకి వెళ్లి ఎనిమిది రోజుల క్రితం మృతి చెందారు. ఆస్తిపాస్తులు లేకుండా జీవిస్తున్న కుటుంబాన్ని భార్య స్వప్న రోజువారీ కూలి పనులు చేస్తూ పోషిస్తున్నారు. ఆమె కుమారుడు రిత్విక్ ఆరో తరగతి చదువుతున్నాడు. కుటుంబ పరిస్థితిని గమనించిన సామాజిక సేవకుడు అమ్మ అశోక్ పరకాల 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారికి సమాచారం అందించారు. స్పందించిన కౌన్సిలర్ కుటుంబానికి 50 కేజీల సన్న బియ్యం, 14 రకాల నిత్యావసర వంట సామాగ్రిని అందజేశారు. సామాజిక సేవకుడు అమ్మ అశోక్ స్వయంగా ఆ సరుకులను కుటుంబానికి అందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అమ్మ అశోక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ, మిడిదొడ్డి తిరుపతి, చెక్క రామ్మూర్తి, నన్నబోయిన రాజ్‌కుమార్, మామిడి తిరుపతి, కుమార్, రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి దందాపై కలెక్టర్‌కు రైతుల ఫిర్యాదు



**కేసముద్రం, మే 27 (పీపుల్స్ డైరీ) :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామ ఊరచెరువులో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టి తవ్వుతున్నారని గ్రామ రైతులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బుధవారం రైతులు కలెక్టర్ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. కోరుకొండపల్లి ఊరచెరువు కింద 400 ఎకరాల ఆయకట్టు ఉంది. చెరువు విస్తీర్ణం 83 ఎకరాలు. గత వారం రోజులుగా కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా చెరువులో మట్టిని తవ్వి తరలిస్తున్నారు. ఈ మట్టిని వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం అక్రమంగా తరలిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ లేకుండా దందా...**

నీటిపారుదల, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లేకుండా యంత్రాలతో పగలు, రాత్రి తేడా లేకుండా మట్టిని తవ్వేస్తున్నారు. చెరువులో 8 నుంచి 9 అడుగుల లోతు గుంతలు పడ్డాయి. వర్షాలు పడి చెరువు నిండితే మనుషులు, పశువులు ఆ గుంతల్లో పడి ప్రాణాపాయం జరిగే ప్రమాదం ఉంది. చెరువు కట్టకు కూడా ప్రమాదం పొంచి ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా మట్టి తవ్వుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకుని ఊరచెరువును కాపాడాలని కలెక్టర్‌ను కోరారు. అక్రమ తవ్వకాల ఫోటోలను కూడా వినతిపత్రానికి జత చేశారు. ఈ వినతిపత్రంపై బి ఆర్ స్ గ్రామ అధ్యక్షుడు చీరం రాంమోహన్ రెడ్డి, సిపిఐ కేసముద్రం మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, బి ఆర్ స్ మండల ఉపాధ్యక్షుడు వినుకొండ కామరాజు, బీజేపీ నాయకుడు మందుల చారి, సిపిఐ నాయకుడు దాసరి సోమయ్య, నాయకుడు ఏచేపాక రాజు సంతకాలు చేశారు.

## కల్వలలో వృద్ధుని అనుమానాస్పద మృతి



**కేసముద్రం, మే 27 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలం కల్వల గ్రామంలో ఒక వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ వివరాలను కేసము ద్రం ఎస్ఐ కె. క్రాంతి కిరణ్ తెలిపారు. కల్వల గ్రామానికి చెందిన గంట ప్రభాకర్ రెడ్డి, తండ్రి రాంరెడ్డి, వయస్సు 70 సంవత్సరాలు, బుధవారం ఉదయం 8:30 గంటలకు తన ఇంట్లో అనుమానాస్పదంగా మృతి చెంది ఉన్నాడు. పని నిమిత్తం అతని ఇంటికి వెళ్లిన శ్రీ రామ్ రమేష్ అనే వ్యక్తి ప్రభాకర్ రెడ్డి చనిపోయి ఉండటం చూసి, వెంటనే మృతుని తమ్ముడు గంట గోపాల్ రెడ్డి, తండ్రి రామిరెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. సమాచారం అందుకుని అక్కడికి చేరుకున్న గోపాల్ రెడ్డి తన అన్న ప్రభాకర్ రెడ్డి ఇంట్లో బెడ్ పైన అనుమానాస్పదంగా మృతి చెంది పడి ఉండటం గుర్తించాడు. వెంటనే పోలీసు లకు సమాచారం అందించాడు.మృతుని తమ్ముడు గంట గోపాల్ రెడ్డి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కె.క్రాంతి కిరణ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.




## మహిళలపై హింసను అడ్డుకుందాం, అండగా నిలుద్దాం : చైర్‌పర్సన్ సునీత వెంకన్న

**కేసముద్రం, మే 27 (పీపుల్స్ డైరీ) :** బాలికలు, స్త్రీలపై జరిగే హింసను ఉపేక్షించకుండా అందరం స్పందించాలని, బాధితులకు అండగా నిలవాలని కేసముద్రం మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం కేసముద్రం ఎంపీడీవో కార్యాలయంలో రైతు వేదికగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ సునీత వెంకన్న, వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చైర్‌పర్సన్ సునీత వెంకన్న మాట్లాడుతూ: కుటుంబంలో గానీ, సమాజంలో గానీ మహిళలపై హింస, వివక్ష జరిగితే వెంటనే స్పందించాలి. వేధింపులకు గురైన మహిళలు భయపడకుండా ముందుకు రావాలి. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది. పోక్సో చట్టంపై ప్రతి తల్లిదండ్రికి, విద్యార్థులకు అవగాహన అవసరం. మహిళలు తమ హక్కులపై పూర్తి అవగాహనతో, ఆత్మస్థైర్యంతో ఉండాలి. మహిళల భద్రత, రక్షణ కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. మున్సిపాలిటీ తరఫున కూడా మహిళల సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో క్రాంతి కుమారి, మహబూబాబాద్ జిల్లా సఖి సెంటర్ సభ్యురాలు శ్రావణి, వార్డు కౌన్సిలర్లు ఉమా, విజయ, డాక్టర్ స్పందన, లాయర్ ఉష, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపాలిటీ ఆర్పీలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి పేద ప్రజల ఆస్తి!

**ఒక్కరికి ఇబ్బంది కలిగిన సహించేది లేదు...**

**విద్యా ,వైద్య అభివృద్ధే రేవంత్ సర్కార్ లక్ష్యం....**

**జిల్లా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్...**

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందికి వార్నింగ్.....**

**రోగులకు వైద్యసేవలు చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్**



**మహబూబాబాద్, మే 27 (పీపుల్స్ డైరీ) :** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి.. ఇది ప్రజల ఆస్తి అని ఇందులో పని చేసే ప్రతి వైద్యుడు ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని ఎమ్మెల్యే మురళి నాయక్ వైద్య సిబ్బందికి హెచ్చరించారు.. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా పలు వార్డులలో పర్యటించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై అరాతీశారు... ఈ సందర్భంగా పలువురు రోగులు వైద్యులు సమయానికి రావడం లేదని పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.. దీనికి ఆయన స్పందిస్తూ వైద్యులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బంది కలిగితే చర్యలు తప్పవనన్నారు.. లక్షల రూపాయలు జీతాలను ప్రజలు చెల్లిస్తున్న పన్ను ద్వారా తీసుకుంటు ఎందుకు ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మందలించారు..గత పదేళ్లలో విద్య, వైద్యం పూర్తిగా కుంటుపడిందని దీంతో ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాలు విద్యకు దూరమయ్యారని వైద్యం అందక ప్రభుత్వ దవఖానలో సరైన మెరుగైన సౌకర్యాలు లేక నానాఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.. గత 10 ఏళ్లలో పేద ప్రజలకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్య, వైద్య రంగానికి రేవంత్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు.. దీనిలో భాగంగానే మానుకోట జిల్లాలో 300 పడకల ఆసుపత్రి, డైలసి సెంటర్, మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఇలా ఎన్నో రకాల వైద్య సదుపాయాల కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. ఇకనుండి ప్రభుత్వ ఆసుపత్రి పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.. దీంతోపాటుగా స్టాఫ్ నర్సులు, ఇతర వైద్య సిబ్బంది రోగుల పట్ల అటెండెన్స్ పట్ల దురుసు గా వ్యవహరిస్తున్నారని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా దీనిపై ఎమ్మెల్యే నర్సింగ్ స్టాఫ్ ను నిలదీశారు.. పేద ప్రజల రోగులపై అలసత్వం వహించిన నిర్లక్ష్యం వహించిన ఉద్యోగాలు పోతాయని ఆయన అన్నారు.. స్వయంగా ఎమ్మెల్యే మెడలో స్టెతస్కోప్ వేసు కొని పలువురికి వైద్య సేవ నిర్వహించారు. ఇదిలా ఉండగా పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టి లో పెట్టుకొని ఎమ్మెల్యే మురళీనాయక్ పలుమార్లు జిల్లా ఆస్పత్రినీ ఆకస్మిక తనిఖీ చేయ డం వైద్యులు హెచ్చరించడం చూసిన స్థానికులు, ప్రజలు ఎమ్మెల్యే తీరుపై ప్రశంసిస్తున్నారు.

# ఇల్లందు నూతన కూరగాయల మార్కెట్ గదుల కేటాయింపుల్లో అక్రమాలు

**సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు అధికారులకు దేవిశెట్టి రమేష్ ఫిర్యాదు**



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం), మే 27 (పీపుల్స్ డైరీ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణానికి చెందిన దేవిశెట్టి రమేష్ గత 30 సంవత్సరాలుగా పాత కూరగా యల మార్కెట్‌లో కొత్తిమీర, పుదీనా వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అదే వ్యాపారంపై ఆధారపడి భార్య, ముగ్గురు చిన్న పిల్లలతో జీవనం సాగిస్తున్న తనకు, ఇల్లందు నూతన కూరగాయల మార్కెట్ గదుల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మార్కెట్ గదుల కేటాయింపులో అవకతవకలు జరిగాయని రమేష్ ఆరోపించారు. ముఖ్యంగా కూరగాయల వ్యాపారం చేయని, కూరగాయల వ్యాపారుల కమిటీలో సభ్యుడు కాని వ్యక్తికి నిబంధనలకు విరుద్ధంగా, అక్రమ పద్ధతిలో 51వ నెంబర్ షాపు కేటా యించడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే కొందరు బడా కాంట్రాక్టర్ల ఆదేశాల మేరకు, మాజీ ప్రజాప్రతినిధి సూచన లతో 51వ నెంబర్ రూమ్ కేటాయించడం జరిగిందని ఆయన ఆరోపించారు. పాత మార్కెట్‌లో దశాబ్దాలుగా నిజంగా కూరగాయల వ్యాపారం చేస్తున్న అర్హులైన వ్యాపారులను పక్కనపెట్టి, రాజకీయ ఒత్తిళ్లు వ్యక్తిగత ప్రభావాలకు లోబడి గదులు కేటాయించడం తీవ్ర అన్యా యమని రమేష్ తెలిపారు. ప్రస్తుతం జూన్ 1 నుంచి కొత్త మార్కెట్‌లో మాత్రమే వ్యాపారం చేయాలని అధికారులు చెబుతుండగా, పాత మార్కెట్ తొలగించే చర్యలు కొనసా గుతున్నాయని, కొత్త మార్కెట్‌లో గది లేకపోవడంతో తన కుటుంబం జీవనాధారం పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపించి, నిబంధనలకు విరుద్ధంగా కేటాయించిన 51వ నెంబర్ షాపును రద్దు చేసి, నిజంగా పాత మార్కెట్‌లో వ్యాపారం చేస్తున్న అర్హులైన కూరగాయల వ్యాపారులకు మాత్రమే గదులు కేటాయిం చాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే తనకు, తన భార్యకు, చిన్న పిల్లలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై దేవిశెట్టి రమేష్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, కొత్తగూడెం ఆర్డీఓ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ఇల్లందు తహసీల్దార్ తదితర అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు ఉత్తరాలను పోస్టు ద్వారా పంపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అక్రమాలపై చర్యలు తీసుకుని, నిజమైన కూరగాయల వ్యాపారులకు న్యాయం చేయాలని దేవిశెట్టి రమేష్ డిమాండ్ చేశారు.

## తాడిచర్ల ఓపెన్‌కాస్ట్ విస్తరణకు భారీ నిధులు

**డేంజర్ జోన్ భూసేకరణకు రూ.261 కోట్లు జమ**

**బాధితులకు 80 శాతం నష్టపరిహారం విడుదల**

**గణపురం, మే 27 (పీపుల్స్ డైరీ) :** మల్హర్ మండలంలోని తాడిచర్ల గ్రామంలో కొనసాగుతున్న టీజీ జెన్కో ఓపెన్‌కాస్ట్ మైన్ విస్తరణ పనులకు కీలక ముందడుగు పడింది. మైన్ విస్తరణతో పాటు రక్షణ చర్యల్లో భాగంగా ప్రమాదకర ప్రాంతం (డేంజర్ జోన్)లో ఉన్న ఇండ్లు, స్థలాల సేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఈ క్రమంలో బాధితులకు చెల్లించాల్సిన నష్టపరిహారంలో 80 శాతం మేర నిధులను టీజీ జెన్కో యాజమాన్యం విడుదల చేసింది. మొత్తం రూ.261 కోట్లను మే 26న భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఖాతాలో జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నిధులతో డేంజర్ జోన్‌లో ఉన్న భూస్వాములు, ఇళ్ల యజమానులకు పరిహారం చెల్లింపులు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రభావిత కుటుంబాల పునరావాస చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌ను టీజీ జెన్కో మేనేజ్‌మెంట్ కోరింది. మైన్ విస్తరణ పనులు ఆలస్యం కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. ఓపెన్‌కాస్ట్ మైన్ విస్తరణ నేపథ్యంలో తాడిచర్ల గ్రామ ప్రజల్లో ఆందోళన నెలకొన్నప్పటికీ, పరిహారం విడుదలతో కొంత ఊరట లభించిందని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు పూర్తి స్థాయి పునరావాస ప్యాకేజీ, ప్రత్యామ్నాయ నివాస ఏర్పాట్లపై స్పష్టత ఇవ్వాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి.



## గంట ప్రభాకర్ రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మురళినాయక్

**కేసముద్రం, మే 27 (పీపుల్స్ డైరీ) :** కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవ రెడ్డి సోదరుడు గంట ప్రభాకర్ రెడ్డి ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ బుధవారం కల్వలలోని వారి నివాసానికి వెళ్లి ప్రభాకర్ రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ: గంట ప్రభాకర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రభాకర్ రెడ్డి మృతి బాధాకరం. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ప్రభాకర్ రెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్థివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, గ్రామ సర్పంచులు, జిల్లా నాయకులు, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**



**చిట్యాల, మే 27 (పీపుల్స్ డైరీ) :** అకాల వర్షం మూలంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మార్పీ ఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన టేకుమట్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాట్లాడుతూ జిల్లాలో కురిసిన అకాల వర్షం మూలంగా కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి మక్కలు తడిసి అన్నదాతలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యంపైన కప్పుకోవడానికి కనీసం టార్పాలిన్స్ కూడా లేవని గన్ని సంచుల కొరత సెంటర్ ఇంచార్జిల నిర్లక్ష్యం మూలంగా ధాన్యం కల్లాల్లోనే ఉందని రైతులు అనేక అవస్థలుపడుతున్న సంబంధిత అధికారులు స్పందించడం లేదని ఇకనైనా ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు స్పందించి ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి దరఖాస్తును వెంటనే పరిష్కరించాలి

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**





**మహబూబాబాద్, మే 27 (పీపుల్స్ డైరీ) :** బుధవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డీఎఫ్ఓ విశాల్ బత్తుల, ఆర్డిఓ క్రిష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, జిల్లాస్థాయి ఉన్నతాధికారులందరితో కలిసి మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గ పరిధి కొత్తగూడ ఏజెన్సీ ఓటాయి, కొత్తగూడ మండల కేంద్రం లో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ప్రజా దర్బార్‌లో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, అధికారులకు మంత్రి సూచించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపంచాయతీ సర్పంచులు, సూచించిన సమస్యల పరిష్కారం నిమిత్తం వెంటనే కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు ఆదేశాలు తగ్గు సూచనలు జారీ చేశారు, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత విభాగానికి పంపి అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారు చేసుకున్న సంక్షేమ ఫలాల పథకాల ద్వారా లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు, దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సుమారు 60 వేల 400 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉంటే ఆర్థిక భరోసా కింద లక్ష రూపాయలు అందించడం జరుగుతుందన్నారు,గతంలో ఐదు లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని, ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 100 రోజుల పనులలో అధికంగా కూలీలు పాల్గొని వేగంగా ఆ పనుల్లో నిమగ్నం కావాలని తద్వారా మీ యొక్క ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆత్మ గౌరవం నిమిత్తం మహిళా సమైక్య భవనాలను నిర్మించడం జరుగుతుందని, అందులో భాగంగానే మండల పరిధిలో ఇప్పటికే 40 భవనాల నిర్మాణ శంకుస్థాపనలు చేయడం జరిగిందని, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పాలపిట్ట రంగులో చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని ఇప్పుడు చిలకపచ్చ రంగులు అద్భుతంగా చీరలను అందించడం జరుగుతుందన్నారు. రైతుల పొలాల వద్దకు వెళ్లడం కోసం రహదారుల నిర్మాణం లో ఫారెస్ట్ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు నిర్మించాలని తెలిపారు. పేదవాడి సొంత ఇంటి నిర్మాణ కలను సహకారం చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే జిల్లాకు వచ్చిన కోటాకు అదనంగా మరో రెండు వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ఇండ్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్న వారి సౌకర్యార్థం ఒక సంస్థ ద్వారా ఇండ్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కరెంటు సమస్యలను తీర్చడం కోసం ఉపముఖ్యమంత్రి గారి చేత ప్రత్యేకంగా కరెంటు స్తంభాల మంజూరు నిధుల మంజూరు చేయించడం జరిగిందని ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన కరెంటును అందించాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా ప్రజల సమస్యలను ఓపికగా వింటూ దరఖాస్తులను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. ప్రజా దర్బార్‌లో ప్రధానంగా ఇండ్ల స్థలాలు, ఆసరా పెన్షన్లు, భూమి సమస్యలు, రేషన్ కార్డులు, గ్రామాల్లో రోడ్లు, తాగునీరు మరియు ఆరోగ్య సహాయం వంటి పలు అంశాలపై ప్రజలు మంత్రికి వినతి పత్రాలు అందజేశారు.
ప్రజల నుండి వచ్చిన కొన్ని దరఖాస్తులను మంత్రి సీతక్క అక్కడికక్కడే పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు బదిలీ చేశారు. ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చట్టపరిధిలో ప్రతి అర్జీని వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, పాలనను ప్రజల వద్దకే తీసుకురావాలన్నదే మా సంకల్పం. ప్రతి ఒక్కరి దరఖాస్తును పరిశీలించి, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు, న్యాయం చేకూరేలా చూస్తాం" అని హామీ ఇచ్చారు. తమ సమస్యలను నేరుగా మంత్రికి చెప్పుకునే అవకాశం కల్పించడంపై, అలాగే మంత్రి సీతక్క చూపిన చొరవ మరియు ఆప్యాయతపై ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి గారు ప్రత్యేక చొరవతో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత సేవ చేయాలనే మంచి ఉద్దేశంతో నిర్వహించడం జరిగిందని ఈ ప్రజా దర్బారు ద్వారా వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించి వారికి న్యాయం చేయడం కోసం జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు, ప్రతి అంశాన్ని అతి ప్రాధాన్యతగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తగూడ మండల పరిధిలో ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నా పిల్లలను మంత్రి సన్మానించారు. ఈరోజు నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఓటాయి గ్రామంలో (167), కొత్తగూడ రైతు వేదికలో (142) మొత్తం (309) దరఖాస్తులు వచ్చాయని, అట్టి దరఖాస్తుల పరిష్కారానికి జిల్లా కేంద్రంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి అన్ని సంబంధిత విభాగానికి పంపి పరిష్కారం తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో మునవర్ బేగ్, అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేయాలి

**- మారపల్లి మల్లేష్**



**చిట్యాల, మే 27 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ ఎదురుగా పాత సిమెంటు గోదామును ఆనుకొని ఉన్న ఎనిమిది గంటల ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. బుధవారం ఆయన సంబంధిత ఎనిమిది గుంటల భూమి ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ 160 సర్వే నెంబర్ గల ఎనిమిది గుంటల భూమిని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసుకుని ఈ భూమి మాది అంటూ కబ్జా చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ చిట్యాల తహసిల్దారు సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని అక్రమంగా ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు రానున్న వర్షాకాల సీజన్లో ధాన్యాన్ని నిల్వజేయడం కోసం గోదాములు సరిపోవడం లేదని ఈ గోదామును పునర్ నిర్మాణం చేసే విధంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి నూతనంగా నిర్మించి రైతులకు అందుబాటులోనికి తేవాలని కబ్జాయినా భూమిని కాపాడాలని నిర్లక్ష్యం వహిస్తే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
గురువారం, 28 మే 2026
సంపుటి : 18, సంచిక : 87


# రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి



## గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- గురుకుల పాఠశాలల్లో ప్రతి సీటు భర్తీ కావాలి...నిర్లక్ష్యానికి తావులేదు
- సీట్లు భర్తీ కాని పాఠశాలలపై ప్రత్యేక అధ్యయనం చేసి సమస్యలు పరిష్కరించాలి
- ప్రతి రెసిడెన్షియల్ స్కూల్‌కు జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించాలి
- వైద్యులు ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలి
- పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు విద్యార్థులకు సకాలంలో అందించాలి
- గురుకుల స్వంత భవనాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలి

**ఖమ్మం, మే 27 (పీపుల్స్ డైరీ) :** రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సంబంధిత అధికారులతో కలిసి గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... జిల్లాలో ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీట్లు పూర్తిగా భర్తీ కాని రెసిడెన్షియల్ పాఠశాలలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి కారణాలు గుర్తించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని వసతి విద్యా సంస్థలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలోనే అవసరమైన మరమ్మతులు, మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ ఛార్జీలు, మెనూ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. ప్రతి గురుకుల విద్యాసంస్థకు ఒక జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారు ప్రతి నెల పాఠశాలలను సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శించి తనిఖీ నివేదికలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. వైద్యులు కూడా ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాల పరిస్థితిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మతులు నిరంతరం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో ఎన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయో, యంగ్ ఇండియా పాఠశాలలు పూర్తయ్యాక ఎన్ని తరలించవచ్చో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రాంతీయ సమన్వయకర్తలు వచ్చే 12 రోజుల్లో అన్ని పాఠశాలలను చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు విద్యార్థులకు సకాలంలో అందించడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, భారీగా నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, అద్దెల చెల్లింపులు ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నదని తెలిపారు. మరమ్మతుల నిధులు కూడా విడుదల చేస్తున్న నేపథ్యంలో పనులు క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల బిల్లులు అధికంగా క్లియర్ చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ పనుల బిల్లుల చెల్లింపులకు డీఎంఎఫ్‌టీ నిధులను కూడా వినియోగిస్తామని చెప్పారు. విద్యా సంస్థ లకు ఉచిత విద్యుత్ అందుతున్న నేపథ్యంలో స్వంత భవనాల్లో నడుస్తున్న గురుకులాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్తలు, ఎస్‌ఈ, ఎన్పిడిసిఎల్ శ్రీనివాస్, విద్యా శాఖ సంబంధిత అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులున్నారు.

## డిప్యూటీ సీఎంకు వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం, మే 27 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్స్ లోని జెడ్పి సెంటర్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద పుష్ప అలంకరణ అవసరాలకు గాను ఇనుప మెట్లు నిర్మాణంతో పాటు ఫౌంటెన్ ఏర్పాటు చేసి, అత్యాధునిక హంగులతో సుందరీకరించాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఖమ్మంలోని ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారీ విగ్రహం కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలందరికీ ఒక దివ్య సూచికగా నిలిచిందని పేర్కొన్నారు. నిత్యం ఎంతోమంది ప్రజలు, నాయకులు ఇక్కడికి వచ్చి బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తుంటారని తెలిపారు. అయితే, పుష్ప అలంకరణలు చేయడానికి, పూలమాలలు వేయడానికి వీలుగా అక్కడ ఒక పటిష్టమైన ఇనుప మెట్లు నిర్మాణం చేసి, అలాగే ఆ ప్రాంతాన్ని మరింత శోభాయమానంగా మార్చేందుకు ఫౌంటెన్ ఏర్పాటు చేసి అత్యాధునిక హంగులతో సరికొత్తగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎంని కోరారు. దీనిపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అంబేద్కర్ విగ్రహం వద్ద ఇనుప మెట్లు నిర్మాణం, ఫౌంటెన్ నిర్మించాలని అధికారులకు చెప్పడం సంతోషకరమని నాయకులు తెలిపారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో,



కుక్కల రాజా, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీ షేక్, సొసైటీ డైరెక్టర్ సుందర్ రావు, మెరుగు రతన్ రాజు, కోమిరే నాగేశ్వరావు, పి. ప్రసాద్, దారమళ్ళ భాస్కర్, బిఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, కోర్లకంటి ప్రకాష్ రావు, తమ్మారపు బ్రహ్మం, తదితరులున్నారు.



## హైడ్రాలిక్, ఎలక్ట్రో- మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను ప్రారంభించిన సీపీ

**ఖమ్మం, మే 27 (పీపుల్స్ డైరీ) :** పోలీసు వాహనాల నిర్వహణను మెరుగుపరచడానికి, మరమ్మతులను వేగవంతం చేయడానికి యంటి సెక్షన్ వర్క్ షాప్‌లో ఏర్పాటు చేసిన హైడ్రాలిక్, ఎలక్ట్రో-మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రోడ్లపై తిరగడం వల్ల వచ్చే వాహన మరమ్మతుల కోసం మెకానిక్ వర్క్ షాప్ లలో గంటల తరబడి కాకుండా నిమిషాల్లో సిద్ధమయ్యే విధంగా వెహికల్ లిఫ్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. దీనివల్ల పోలీస్ శాఖ వాహ నాల జీవితకాలం పెరగడమే కాకుండా, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏఆర్ ఏసీపీ లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగుల్ మీరా పాల్గొన్నారు.

## గార్లఒడ్డులో కొబ్బరి మొక్కలు దగ్ధం



**ఏన్కూర్, మే 27 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండలంలోని గార్లఒడ్డు గ్రామంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రైతు భూక్య లాలు సాగు చేస్తున్న సుమారు మూడు ఎకరాల గట్లపై నాటిన సుమారు 100 కొబ్బరి మొక్కలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అలాగే వ్యవసాయానికి ఉపయోగించే పైపులు, మోటారు, స్టార్టర్ కూడా కాలిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే వ్యవసాయ అధికారి నరసింహారావు, పోలీసు సిబ్బంది ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతుకు తక్షణ నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.

## మహిళా సాధికారత, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం), మే 27 (పీపుల్స్ డైరీ) :** మహిళా సాధికారత, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం తోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మూడు రోజులకే మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో భాగంగా ఉచిత విద్యుత్, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, ?500కే గ్యాస్, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి ఉన్న తేడా ప్రజలందరికీ తెలుసని, ఎన్ని పథకాలు ఇచ్చినా హంగూ, ఆర్భాటం, పబ్లిసిటీ లేకుండా ప్రజా ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, కో ఆప్షన్ మడుగు సాంబమూర్తి, కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, అజ్మీర వంశీ, చిల్లా విజయభారతి, ఎండి కుష్బూ, రాధా కమల్ కోరి, గోపగాని రాజు గౌడ్, ఎండి జాఫర్, ఉల్లంగ విజయలక్ష్మి, నీలపు రమేష్, రంప రమ్య, దండు సారయ్య, నీరుడు ఉపేంద్ర, సోనీ బాయి కోరి, గందే పద్మ, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మి, ఎస్కే సైదా మియా, కో-ఆప్షన్ సభ్యులు పర్రె స్వర్ణలత, హసీనా, అధికారులు మేనేజర్ అంకు షావలి, డీఈ మురళి, టీఎంసీ నాగయ్య, సీఓలు నాజార్, సుగుణ, ఇందూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు: సీపీ



**ఖమ్మం, మే 27 (పీపుల్స్ డైరీ) :** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను కుటుంబ సభ్యులతో ఆహ్లాదకర వాతావరణంలో సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ.. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈద్గా, మసీదులకు వెళ్ళు మార్గాలలో ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ పోలీస్ చర్యలు తీసుకున్నారని, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా పటిష్టమైన భద్రతా పరమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## పోక్సో కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు, యాభై వేలు జరిమానా

### ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులును అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం, మే 27 (పీపుల్స్ డైరీ) :** ఇంటి బయట ఆడుకుంటున్న ఐదేళ్ల బాలికను బాధితురాలి ఇంటి పక్కనే ఉంటున్న బోయినపల్లి వీరబాబు 40సం,,లు మాయ మాటలతో తన ఇంట్లోకి తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు యాభై వేల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లాడ సెషన్స్ జడ్జి బి. శ్రీనివాసరావు బుధవారం తీర్పు వెల్లడించారని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం..2023 మే 28న నిందితుడైన ఖమ్మం రూరల్ మండలానికి చెందిన బోయినపల్లి వీరబాబు బలవంతంగా ఇంట్లోకి తీసుకెళ్లి టివి సౌండ్ ఎక్కువ పెట్టి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 279/2023.ఎస్సీ. పొక్సో.40/2023 యు/ఏస్ 323 354 (ఏ)(బి) 506 ఐపీసీ సెక్షన్ 8 ఆఫ్ పొక్సో చట్టం, 2012 కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ శరత్ కుమార్ రెడ్డి వాదించారు. విచారణ అధికారులు ఎస్సై వెంకటకృష్ణ, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ ఎం.వెంకయ్య, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, హోంగార్డ్ చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -మహిళా వారోత్సవాలు

### స్వయం శక్తి మండల మహిళా సమాఖ్య ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం



**కరకగూడెం, మే 27 (పీపుల్స్ డైరీ) :** కరకగూడెం మండలం బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలలో భాగంగా స్వయం శక్తి మండల మహిళా సమాఖ్య ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం సెర్ప్ కార్యాలయం లో అధ్యక్షురాలు పోలేబోయిన సరస్వతి అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో పాటు ప్రత్యేక ఎజెండా అంశాలు సంఘాలలో నాయకత్వ మార్పిడి, పుస్తక నిర్వహణ, నిధులు నిర్వహణ, కొత్త అప్పులు మంజూరు, ఉత్తమ గ్రామ సమాఖ్యలకు సన్మానం, 2026-27 కార్యాచరణ ప్రణాళిక, మహిళా శక్తి బస్సు నిర్వహించడం, గ్రామ సమాఖ్య భవనాలు,తదితర అంశాలపై చర్చించారు. ఈ ప్రత్యేక సమావేశంలో ఏపిఎమ్ బండి వినోద్ క్రాంతి, సీసీ పోలేబోయిన విజయలక్ష్మి, అకౌంటెంట్ ప్రీతీ, 27 గ్రామ సమాఖ్యల జనరల్ బాడీ ప్రతి నిధులు పాల్గొన్నారు.

## ఐకెపి వీఓఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) మే 27 (పీపుల్స్ డైరీ) :** స్థానిక ఇల్లందు మండల ఐకెపి వీఓఏ కార్యాలయం ముందు వివోఏ ల సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి సందర్శించారు. ఈ సందర్భంగా నవ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సెర్ఫ్ సిఈఓ గారివనీ ఐకేపీ వీఓఏ ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యం లో కలవడం జరిగింది. మంత్రి, సెర్ఫ్ సీఈఓ జూన్ 2తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు మా పరిధిలో ఉన్న టాబ్‌కు 25 వేలు ,యూనిఫాం, 2రకాల ఇన్సూరెన్స్ లు, పిడి ద్వారా ఐ డీ కార్డులు, గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వేతనాల 58 జీవో ను సవరించి అన్యెగ్జర్ 5 ప్రతీ నెల కాకుండా సంవత్సరానికి ఒక సారి ఇచ్చే విధానం , అర్హత కలిగిన వివోఏ లను సీసీ లుగా ప్రమోట్ చేయడం తదితర డిమాండ్‌లను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీలు అమలు చేయకుంటే సమ్మెను అన్ని సంఘాలు ఉధృత చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, పృథ్వీ, వసంత, సురేష్, వెంకటలక్ష్మి,ప్రతాప్, కోక్యా, కృష్ణ, సుమలత, సుజాత తదితర విఓఏలు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో కంటి వైద్య శిబిరం

**ఏన్కూర్, మే 27 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ ఎన్. బాలకృష్ణ సమక్షంలో జరిగిన ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ సదానందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి సమస్యలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన చికిత్స సూచనలు అందించారు. మొత్తం 60 మంది వివిధ కంటి సమస్యలతో శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో కాటరాక్ట్ సమస్యతో బాధపడుతున్న 11 మందిని గుర్తించి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి శస్త్రచికిత్సకు రిఫర్ చేశారు. వైద్య సిబ్బంది రోగులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించారు.ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రజలకు



నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించబడినట్లు వైద్యాధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com